


PRAJA PRASHNA
# ప్రజాప్రశ్న
RNI : TELTEL/2021/80267
తెలుగు దినపత్రిక
సంపుటి: 5 సంచిక: 246, పేజీలు - 08
శుక్రవారం, ఫిబ్రవరి 20, 2026 వెల: 5 రూ/.
హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD




## నీకూ... నాకూ

# దోస్త్ కటీఫ్





### తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నిజంగా సిగ్గుపడాల్సిన ఓ వైఫల్యం!

(అనంచిన్ని వెంకటేశ్వరరావు ప్రముఖ పరిశోధన పాత్రికేయులు, అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల సంక్షేమ సంఘం, 9440000009)

అసలే ఇళ్ల స్థలాల విషయంలో 'ఆహో ఓహో' అని చప్పట్లు కొట్టించుకుని, ఇప్పుడు తెల్లమొహం వేసి, జర్నలిస్టు సర్కిళ్లలో మస్తు విమర్శలకు గురవుతున్నాడు. నీ హామీకి ఏం విలువ ఉన్నట్టు పాలకా..? నీకూ జర్నలిస్టు ద్రోహి కేసీయార్‌కూ ఇక ఏం తేడా ఉన్నట్టు..?!

**రేవంత్ ఎవరిని నమ్ముకున్నాడో..!**

పోనీ, అక్రెడిటేషన్లు..? తను ఎవరిని నమ్ముకున్నాడో గానీ పాపం, రెండేళ్ల నుంచి దానికి ఓ దశ లేదు, ఓ దిశ లేదు, సంక్షేమం అన్నారు, సమగ్ర హెల్త్ కార్డులు అన్నారు, చివరకు పొంగులేటి తనకు ఏం తెలుసో లేదో తెలియదు గానీ ఏకంగా 44 వేల అక్రెడేషన్ కార్డులు అన్నాడు ఆలూ లేదు, చూలూ లేదు, అసలు ఆ నంబర్ ఎలా వచ్చింది.? అంటే, తన టీమ్ అంత దరిద్రంగా ఉందీ, తనకు ఏమీ అర్థం కావడం లేదూ అని అర్థం.

**ఐ.పిటీ టు యు ఆల్**

ఐ పిటీ పొంగులేటి.. ఐ పిటీ శ్రీనివాస్ రెడ్డి, ఐ పిటీ ప్రియాంక, ఐ పిటీ మల్సూర్.. కాదు ఐ పిటీ రేవంత్ రెడ్డి.. (నాకు అక్రెడిటేషన్ ఇవ్వకపోయినా సరే, ఐనా దరఖాస్తు కూడా చేసుకోలేని దౌర్భాగ్యం అంత చెత్తా సిస్టం ప్రిపేర్ చేశారు. అంత పెంట పెంట చేసేశారు దీన్ని ఇన్ని నెలలైంది కదా.! దరఖాస్తులకు ఓ ఫూల్ ప్రూఫ్ సిస్టం ఏర్పాటు చేశారా.? లేదు, అదీ చేత కాలేదు..)

**శ్రీమాన్ రేవంత్ రెడ్డీ.!**

శ్రీనివాస్‌రెడ్డి అనే కేరక్టర్‌ను కాసేపు పక్కన పెట్టండి. నిజంగా ఓ రియల్ జర్నలిస్టు అక్రెడిటేషన్ కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందా.? లేదు. దీనికన్నా ఓ ఐఏఎస్ పరీక్ష రాసి క్రాక్ చేయడం డెడ్ ఈజీ.! అసలు దరఖాస్తు పోర్టల్ ఏమిటో తెలియదు.! ఎవరో షేర్ చేశారు, అది ఓపెన్ కాదు.! ఓపెన్ అయినా సరే, అనేకానేక షరతులు, పేపర్లు, డాక్యుమెంట్లు, అపాయింట్‌మెంట్ లెటర్లు.! మీరేమైనా ఉద్యోగాలు ఇస్తున్నారా శ్రీమాన్ రేవంత్ రెడ్డీ.!

**రాయొద్దనే అనుకున్నా.! కటువుగా ఉన్నా సరే ఓ నిజం.! రేవంత్ రెడ్డి తన రెండున్నరేళ్ల పదవీకాలంలో సిగ్గుతో తలదించుకోవాల్సిన వైఫల్యం జర్నలిస్టులు - అక్రెడిటేషన్లు.! ఈరోజుకూ దాన్ని పెంట పెంట చేసి పెట్టారు.! పెడుతున్నారు. ఇక ఆ పెంట వడ్డించటమే తరువాయి.**

**రేవంత్ రెడ్డి దౌర్భాగ్యం ఏమిటంటే..**

జర్నలిస్టులు ఎవరూ ఓ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని దూషించరు. ఆయనో అవకాశ వాది. ఎర్ర పార్టీ ముసుగులో 'చలి' కాసుకునే దౌర్భాగ్యంమ జీవితం. తనకు అవేమీ పట్టవు. ఒక సీపీఆర్వో మల్సూర్‌ను తప్పుపట్టరు. పట్టాల్సిన అవసరం లేదు. అసలు తను మాజీ బ్యూరోక్రాట్ తప్ప, 'జర్నలిజం' అంటే తెలియదు.! ఒక ఐ అండ్ పీఆర్ కమిషనర్ ప్రియాంక, ఆమెకు అసలేమీ తెలియదు పాపం.! చివరగా పొంగులేటి.. తన గురించి ఏం చెప్పినా వేస్ట్.. ఎందుకంటే తనకు అండగా నిలబడ్డ నన్నే పట్టించుకునే తీరిక లేదు. (అవాంఛనీయ కౌగలింతలు, అన్నా.. ఇవన్నీ ఎందుకు.?)

**'జర్నలిస్టు ద్రోహి'గా రేవంత్ రెడ్డి**

వీళ్లంతా కలిసి రేవంత్ రెడ్డిని చివరకు 'జర్నలిస్టు ద్రోహి'గా మార్చేస్తున్నారు. ఈ నిజం తనకు తెలియకపోతే తన దౌర్భాగ్యం అది.

**నేను రాయకుంటే కాంగ్రెస్ బతికి బట్టకలేదా.? రేవంత్:**

అన్నింటికీ మించిన జోక్: ఫ్రీలాన్స్ జర్నలిస్టులు.. పక్కాగా చెబుతున్నా, వీళ్లు ప్రిపేర్ చేసిన అర్హతల్లో ఒక్కడంటే ఒక్కడికీ ఈ కేటగిరీలో అక్రెడిటేషన్ రాదు. మెయిన్ స్ట్రీమ్‌లో ఆరు నెలల్లో పదో ఇరవయ్యో బైలైన్‌తో ఆర్టికల్స్ వచ్చి ఉండాలట.! అవి లేకపోతే వాడు ఫ్రీలాన్సర్ కాదా.! వెల్ నోటెడ్ వెబ్ సైట్లలో వందల ఆర్టికల్స్ రాసినవాడు అసలు జర్నలిస్టే కాడా.? ఎవరు పెట్టారు ఈ నిబంధనలు.?

**పాపం వెటరన్స్:**

వెటరన్ జర్నలిస్టులకూ ఇదే తంటా.. ఏవేవో అడిగారు. అసలు ఆ పోర్టల్ అంటూ ఓపెన్ అయితే కదా.! ఎన్నెన్నో కాగితాలు, అప్‌లోడ్స్, ఎంబీ లిమిట్స్, పదే పదే ఎర్రర్స్ ప్రపంచంలో "ది గ్రేటెస్ట్" అని అవార్డు ఇవ్వాల్సింది ఈ పోర్టల్ మెయింటెనెన్స్ వాడిని, ఈ అర్హతలు పెట్టినవాడిని.!అవును, అంతిమంగా రేవంత్ రెడ్డిని.!(32 సంవత్సరాల నా అక్రెడిటేషన్ తీసుకోవాలనే ప్రస్థానానికి ఈరోజు "నీళ్లు, నివాళ్లు"లు వదిలాను. పుణ్యం ఈ సీఎంకే దక్కుగాక.! నీ మంత్రి ది గ్రేటెస్ట్ పొంగులేటి పనితీరును చూసి నువ్వు గర్వపడి కాలర్ ఎగరేసుకోవచ్చుగాక.! నాకు ఓ మంచి మిత్రుడు కావచ్చు కాక.! బట్ నేను అనంచిన్ని వెంకటేశ్వరరావుని.. మిమ్మల్ని క్షమించను.!)




**సమస్త తెలంగాణ జర్నలిస్టు లోకం బండబూతులు:**

అసలు ఈ అక్రెడిటేషన్ల జీవో చూశాక మీడియా కార్డుల పేరిట జర్నలిస్టుల్లోనూ వర్గీకరణ తీరు చూసి, సమస్త తెలంగాణ జర్నలిస్టు లోకం బండబూతులు తిట్టింది. తరువాత నాలుక కర్చుకుని, చెంపలేసుకుని ఏవో సర్దబాటుగా, అందరికీ ఇస్తాం అన్నారు. ఆ సవరణ జీవో ఏది..?

**చివరగా..:**

అక్రెడిటేషన్లతో ఏమొస్తుందీ అని..? రైల్వే పాసుల్ని అశ్విని వైష్ణవ్ అనే ఓ కేరక్టర్ రద్దు చేసి పారేసింది థాంక్స్ టు మోడీ. తనెప్పుడూ కామన్ మ్యాన్ కోణంలో ఆలోచించి ఏడిస్తే కదా.! అసలు సీనియర్ సిటెజిన్లకే ద్రోహం చేశారు కదా రైల్వే ప్రయాణాల్లో.. మిగిలింది బస్సు పాసులు..! సగం మంది కూడా ఆ పాసులు తీసుకోవడం లేదు.!

**హెల్త్ కార్డులు:**

అసలు ఒక్క కార్పొరేట్ హాస్పిటల్‌ను చూపించండి, ఈ కార్డుల్ని ఆనర్ చేస్తున్నవాటిని.! మరింకేముంది అంటారా.? ప్రభుత్వ గుర్తింపు అనేది ఓ గౌరవం, ఓ గుర్తింపు. అంతకుమించి ఏమీ లేదు.. మీ. మరి ఈ మాత్రం మొక్కుబడి సాయానికీ ఇన్ని ఏడుపులు దేనికి..? రేవంత్ రెడ్డీ. నిజంగా ఈ కోణంలో నువ్వు పెద్ద ఫ్లాప్.. ఫ్లాపున్నర.! అక్కడికి ఏదో రిటైర్డ్ వాళ్లకు పెన్షన్లు ఇస్తున్నట్టు, నెత్తిన మోస్తున్నట్టు..!సారీ, బ్రదర్స్...: అక్రెడిటేషన్ కమిటీలో సభ్యులుగా ఎంపికైనవాళ్ల పట్ల నా సానుభూతి.. ఈ విషయంలో అల్లం నారాయణను, పాత కేసీఆర్ సర్కారును మెచ్చుకోవడానికి నాకేమీ భేషజాలు లేవు.

**ఇంకొన్ని చెప్పుకోవాలి..**

10 లక్షల సర్క్యులేషన్ ఉన్నవాడికీ అదే పది మంది స్టాఫ్ అవసరమైతే, లక్ష సర్క్యులేషన్ ఉన్నవాడికీ అదే పది మంది కావాలి. అందరూ చేసేది అదే పని. మరి సర్క్యులేషన్‌ను బట్టి అక్రెడిటేషన్ల సంఖ్య అనేది ఏ ప్రామాణికం..?ఈ రూల్స్ ఫ్రేమ్ చేసినవాళ్లకు మినిమం జర్నలిస్టిక్ సెన్స్ లేదని చెప్పడానికి మరో ఉదాహరణ, వెబ్ జర్నలిస్టులు. గత ఆరు నెలల్లో కనీసం అయిదేసి లక్షల వ్యూయర్స్ అట. పక్కా ఆంధ్రా సినిమా సైట్లకు తప్ప ఇంకెవడికీ ఉపయోగపడదు ఇది, ఎవరిని ప్రమోట్ చేస్తున్నట్టు వీళ్లు.? అపాయింట్‌మెంట్ లెటర్లు పెట్టాలట మిగతావాళ్లు. అసలు ఎన్ని మీడియా సంస్థలు ఈ అపాయింట్‌మెంట్ లెటర్లు ఇస్తున్నాయో.? కూడా తెలియదా ఈ రూల్స్ ఫ్రేమ్ చేసినవాళ్లకు.? సరే, అపాయింట్‌మెంట్ లెటర్లు ఇస్తాం, వేజ్ బోర్డు జీతాలిప్పిస్తుందా ఈ ప్రభుత్వం.?! ఇలా ఎన్నో, ఎన్నెన్నో..!!

**అంకితం : ఇలాంటి దౌర్భాగ్యుల చేతుల్లోకి వెళుతుందని తెలియక తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు ఈ కథనం అంకితం.**



## నకిలీ వెబ్‌సైట్ల మాయాజాలం

**- సీపీ సజ్జనార్ కీలక సూచనలు**

3లో..



## అసెంబ్లీ ఎన్నికల్లో సిద్ధిపేట నుంచి పోటీ చేస్తా

2లో..



## ఏఐ మనల్ని కాదు.. మనం ఏఐని శాసించాలి

**- మానవ్ విజన్.. ఫ్రేమ్ వర్క్‌ను ప్రకటించిన ప్రధాని మోదీ**

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో భారత్ ప్రపంచానికే దిక్సూచిగా మారబోతోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఢిల్లీలో జరుగుతున్న "ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు"లో ప్రధాని మోదీ గురువారం ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)తో ప్రయోజనాలు, సవాళ్లను ప్రస్తావించారు. డీప్‌ఫేక్‌లు మనకు అతిపెద్ద సవాలు అని పేర్కొన్నారు. తప్పుడు సమాచారం, "డీప్‌ఫేక్‌లు" వంటి భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కోవడానికి నమ్మకం, పారదర్శకత, ధ్రువీకరణ సామర్థ్యాలను మొదటి నుంచే ఏఐ టెక్నాలజీలో భాగం చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఏఐ మానవులను శాసించకూడదని మానవులే ఏఐని శాసించాలని ప్రధాని మోదీ పేర్కొన్నారు. సాంకేతికత అనేది మానవాళి అభివృద్ధికి ఒక

2లో..



# అసెంబ్లీ ఎన్నికల్లో సిద్ధిపేట నుంచి పోటీ చేస్తా

- రాజకీయ పార్టీపై కవిత సంచలన వ్యాఖ్యలు
- మే నెల మొదటి వారంలో ముహూర్తం చూసుకుని పార్టీని ప్రకటిస్తానని వెల్లడి
- పార్టీ పేరులో 'తెలంగాణ' ఉంటుందని స్పష్టీకరణ
- సిద్ధిపేట లేదా బోధన్ నుంచి పోటీ చేస్తానని కవిత వెల్లడి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక మలుపు చోటుచేసుకుంది. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గురువారం మీడియా ప్రతినిధులోత నిర్వహించిన ఇష్టాగోష్టిలో కీలక వివరాలు వెల్లడించారు. తెలంగాణ ప్రయోజనాలే పరమావధిగా మే మొదటి వారంలో కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయబోతున్నట్లు ఆమె ప్రకటించారు. సుమారు 19 ఏళ్లుగా సామాజిక, సాంస్కృతిక సేవలో ఉన్న తెలంగాణ జాగృతి, ఇకపై రాజకీయ క్షేత్రంలో ప్రజల పక్షాన పోరాడుతుందని ఆమె స్పష్టం చేశారు. పార్టీ పేరుపై వస్తున్న ఊహాగానాలపై స్పందిస్తూ తాను స్థాపించబోయే పార్టీ పేరులో ఖచ్చితంగా తెలంగాణ అనే పదం ఉంటుందని కవిత ధృవీకరించారు. ప్రస్తుతం తెలంగాణలో ఉన్న పార్టీల్లో తెలంగాణ అని లేదని తెలంగాణ రాష్ట్ర సమితిని భారత రాష్ట్ర సమితిగా మార్చిన తర్వాత తెలంగాణ ప్రజల ఇంటి పార్టీ లేకుండా పోయిందని ఆమె భావిస్తున్నారు. అందుకే తెలంగాణ పేరును తన పార్టీలో పెట్టాలనుకుంటున్నారు. బీఆర్ఎస్ విధానాలతో విభేధించి బయటకు వచ్చిన తాను, ప్రజల ఆత్మగౌరవం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. శాసనమండలిలో రాజీనామా ఆమోదం పొందే ముందు ఒక వ్యక్తిగా బయటకు వెళ్తున్నాను ఒక రాజకీయ శక్తిగా తిరిగి వస్తాను అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమయ్యాయి. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు నెరవేరలేదని, అందుకే కొత్త ప్రత్యామ్నాయం అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. తమ పార్టీ రాబోయే ఎన్నికల్లో పూర్తిస్థాయిలో రంగంలోకి దిగుతుందని, తాను కూడా ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తానని కవిత స్పష్టం చేశారు. అభ్యర్థిగా ఎక్కడి నుంచైనా పోటీ చేసే అవకాశం ఉందని చెబుతూనే, తన ప్రాధాన్యతలను వెల్లడించారు. పోటీకి సంబంధించి మొదటి చాయిస్‌గా సిద్దిపేటను, రెండో చాయిస్‌గా బోధన్‌ను ఎంచుకుంటానని ఆమె పేర్కొన్నారు. తెలంగాణ అంతటా పర్యటించి ప్రజల కష్టసుఖాలను తెలుసుకునేందుకు ఇప్పటికే జాగృతి జనం బాట కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. హరీష్ రావును కవిత మొదటి నుంచి టార్గెట్ చేస్తున్నారు. ఈ క్రమంలో సిద్ధిపేట నుంచే పోటీ ఆలోచన ఉన్నట్లుగా ప్రకటించడం హైలెట్ అవుతోంది. సిద్దిపేట గతంలో కేసీఆర్ కంచుకోటగా ఉండేది. ఆయన తర్వాత హరీష్ రావు అక్కడి నుంచి పోటీ చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ తనను సస్పెండ్ చేయడంపై ఆమె ఆవేదన వ్యక్తం చేస్తూ, సరైన వివరణ ఇచ్చే అవకాశం కూడా ఇవ్వలేదని ఆరోపించారు. కేవలం ఒక కుటుంబం లేదా ఒక వ్యక్తి కనుసన్నల్లో కాకుండా, స్వతంత్రంగా ప్రజల కోసం పనిచేసే రాజకీయ వ్యవస్థను నిర్మిస్తానని ఆమె ధీమా వ్యక్తం చేశారు. రానున్న ఏప్రిల్ లేదా మే నాటికి పార్టీ విధివిధానాలు, జెండా, ఎజెండాను పూర్తిస్థాయిలో వెల్లడించనున్నారు.

### వికలాంగులకు ఉచిత బస్సుసౌకర్యం కల్పించాలి

తెలంగాణ ఆర్టీసీని ప్రభుత్వ సంస్థగా మార్చే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత డిమాండ్ చేశారు. మహాలక్ష్మి పథకంతో బస్సుల ఆక్యుపెన్సీ రేషియో పెరిగిందని దీంతో ఉద్యోగులపై పని ఒత్తిడి ఉందని అన్నారు. బీఆర్ఎస్ హయాంలోనే బస్ బాడీ బిల్డింగ్ యూనిట్‌ను కర్ణాటకలోని దావణగెరెకు తరలించి అన్యాయం చేశారని ధ్వజమెత్తారు. ఒకానొక సందర్భంలో స్వయంగా మహిళలే అసలు ఉచిత బస్సు పథకం ఎందుకు పెట్టారని ప్రశ్నిస్తున్నారని కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. ఉచిత బస్సుల కారణంగా మహిళా ప్రయాణికుల సంఖ్య పెరిగిందని అందుకు అనుగుణంగా బస్సుల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు. మహిళలతో పాటు వికలాంగులకు కూడా ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు.

### ఈ నెల 24న చలో సెక్రటేరియట్‌కు తెలంగాణ జాగృతి మద్దతు

బీఆర్ఎస్ హయాంలో కార్మికులు 52 రోజుల పాటు సమ్మె చేస్తే యూనియన్లను రద్దు చేసిన అంశాన్ని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత గుర్తు చేశారు. కానీ కార్మికుల సమస్యలు మాత్రం పరిష్కారం కాలేదని చెప్పుకొచ్చారు. అధికారంలోకి వస్తే యూనియన్లను తిరిగి ఏర్పాటు చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు ఆ మాటను నిలబెట్టుకోలేకపోవడం శోచనీయమన్నారు. ఆర్టీసీ కార్మికులు తమ డిమాండ్ల కోసం ఈ నెల 24న తలపెట్టిన చలో సెక్రటేరియట్‌కు తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత వెల్లడించారు.

# ఏఐ మనల్ని కాదు..
## మనం ఏఐని శాసించాలి



సాధనంగా మాత్రమే ఉండాలని చెప్పారు. మానవ-కేంద్రీకృత ఏఐ ఎకోసిస్టమ్ కోసం భారత్ దార్శనికతను కూడా వివరించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతికతను ప్రజాస్వామ్యీకరించాలని పిలుపునిచ్చారు. ఏఐ యుగంలో మానవులు "కేవలం డేటా పాయింట్లు"గా మారడానికి అనుమతించకూడదని హెచ్చరించారు. ఏఐ వినియోగంలో "మానవ్ (హీూచీూాం)" ఉండాలని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. మానవ్ విజన్ ఫ్రేమ్‌వర్క్‌ను కూడా ఆయన వివరించారు.

- మోరల్ అండ్ ఎథికల్ సిస్టమ్: నైతిక విలువలు, బాధ్యతలను పరిగణనలోకి తీసుకుని ఏఐ వ్యవస్థలకు మార్గనిర్దేశనం చేయాలి.
- అకౌంటబుల్(జవాబుదారీతనం): పారదర్శక నిబంధనలతో, జవాబుదారీతనంతో ఏఐ వ్యవస్థలు పనిచేయాలి.
- నేషనల్ సావర్నిటీ (జాతీయ సార్వభౌమత్వం): ఒక దేశంలో సృష్టించిన డేటా.. ఆ దేశానికే చెందాలి. ఆ దేశ పరిధిలోనే ఉండాలి.
- యాక్సెసిబుల్ అండ్ ఇంక్లూజివ్: ఏఐ వ్యవస్థలు గుత్తాధిపత్యం ఉండకూడదు. ఏఐ అన్ని వర్గాల వారికీ అందుబాటులోకి రావాలి.
- వ్యాలిడ్ అండ్ లెజిటిమేట్: ఏఐ చట్టబద్ధంగా, విశ్వసనీయమైనదిగా పనిచేయాలి.

"ఏఐ ఒక పరివర్తన శక్తి. దిశానిర్దేశం లేకుండా వదిలేస్తే అది అవరోధాలను సృష్టిస్తుంది. సరైన దిశానిర్దేశం చేస్తే, అది ఒక పరిష్కారం అవుతుంది. ఏఐని యంత్ర కేంద్రీకృతం నుంచి మానవ కేంద్రీకృతంగా ఎలా మార్చాలి, దానిని సున్నితంగా, ప్రతిస్పందనాత్మకంగా ఎలా మార్చాలి అనేది ఈ గ్లోబల్ ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ ప్రధాన లక్ష్యం" అని ప్రధాని మోదీ అన్నారు.

# ఢిల్లీకి సీఎం చంద్రబాబు

**- కీలక భేటీలు, పలు ఒప్పందాలు**



అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్‌ను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో అగ్రగామిగా నిలబెట్టడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలో కీలక పర్యటన చేపట్టనున్నారు. నేడు ఢిల్లీలోని భారత్ మండపంలో జరగనున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026'లో ఆయన పాల్గొంటారు. ఈ పర్యటనలో భాగంగా రాష్ట్రంలో ఏఐ ఆధారిత అభివృద్ధికి, యువతకు నైపుణ్య శిక్షణకు మార్గం సుగమం చేసేలా పలు అంతర్జాతీయ దిగ్గజ సంస్థలతో కీలక ఒప్పందాలు (ఎంఓయూలు) చేసుకోనున్నారు. ఈ సదస్సులో భాగంగా ఏపీ ప్రభుత్వం పలు చరిత్రాత్మక ఒప్పందాలకు శ్రీకారం చుట్టనుంది. రాష్ట్రంలోని 10 లక్షల మంది యువతకు ఏఐ, క్వాంటం టెక్నాలజీ, సైబర్ సెక్యూరిటీ వంటి భవిష్యత్ సాంకేతికతల్లో నైపుణ్యాలు కల్పించేందుకు దిగ్గజ ఐటీ సంస్థ ఐబీఎంతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకోనుంది. అలాగే, ఏఐ, క్వాంటం టెక్నాలజీలలో పరిశోధన, అభివృద్ధిని ప్రోత్సహించేందుకు యూనిసీసీ సంస్థతో కలిసి 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రంలో క్వాంటం ఏఐ యూనివర్సిటీ ఏర్పాటు కోసం ఎన్ఐఈఎల్ఐటీ సంస్థతో, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ట్యూటర్ కోసం ఐఐటీ మద్రాస్‌తోనూ ప్రభుత్వం ఎంఓయూలు చేసుకోనుంది. ప్రముఖ టెక్ సంస్థ ఎన్విడియా భాగస్వామ్యంతో రాష్ట్రంలో ఏఐ లివింగ్ ల్యాబ్స్ ఏర్పాటుపై కూడా ఈ సదస్సులో కీలక ప్రకటన చేయనున్నారు. నేడు ఉదయం 9:30 గంటలకు జరిగే ప్లీనరీ సెషన్‌లో అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ, కేంద్ర మంత్రి జితిన్ ప్రసాద, టీసీఎస్ ప్రతినిధులతో కలిసి చంద్రబాబు ప్రసంగిస్తారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు ప్రపంచ ఆర్థిక వేదిక (వరల్డ్ ఎకనామిక్ ఫోరం) నిర్వహించే రౌండ్‌టేబుల్ సమావేశంలో కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్, డబ్ల్యూఈఎఫ్ సీఈఓ బోర్గే బ్రెండేతో కలిసి కృత్రిమ మేధస్సు అంశంపై చర్చిస్తారు. ఈ పర్యటనలో భాగంగా యునైటెడ్ కింగ్‌డమ్ ప్రతినిధి బృందంతో పాటు అరామ్కో, అడోబ్, ఆటోడెస్క్ వంటి కంపెనీల అధిపతులతోనూ ముఖ్యమంత్రి విడివిడిగా సమావేశమై రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడంపై చర్చలు జరుపుతారు.

### ప్రముఖులతో భేటీలు.. ఒప్పందాలు

ఏఐ, క్వాంటం టెక్నాలజీ, సైబర్ సెక్యూరిటీ అంశాల్లో ఏపీలోని 10 లక్షల మంది యువతకు నైపుణ్యాలు కల్పించేలా ప్రతిష్టాత్మక ఐటీ సంస్థ ఐబీఎంతో ప్రభుత్వం ఒప్పందం చేసుకోనుంది. క్వాంటంతో పాటు ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ కేంద్రం ఏర్పాటు కోసం యూనిసీసీ సంస్థతోనూ ఒప్పందం జరుగనుంది. ఏపీలో క్వాంటం ఏఐ యూనివర్సిటీ ఏర్పాటు కోసం ఎన్ఐఈఎల్ఐటీతోనూ రాష్ట్ర ప్రభుత్వం ఎంఓయూ చేసుకోనుంది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ట్యూటర్ ఏర్పాటు కోసం ఐఐటీ మద్రాస్ కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకోనుంది. ఎన్విడియా భాగస్వామ్యంతో రాష్ట్రంలో ఏఐ లివింగ్ ల్యాబ్స్ ఏర్పాటుపై ప్రకటన చేయనున్నారు. అనంతరం క్వాంటెలా ఇంక్ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ శ్రీధర్ గాంధీతోనూ ముఖ్యమంత్రి సమావేశం కానున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు వరల్డ్ ఎకనామిక్ ఫోరం నిర్వహించే రౌండ్ టేబుల్ కార్యక్రమంలో పాల్గొనున్నారు. కృత్రిమ మేధస్సు ద్వారా పోటీతత్వం అనే అంశంపై నిర్వహించే ఈ రౌండ్ టేబుల్ సదస్సులో కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్, వరల్డ్ ఎకనామిక్ ఫోరం సీఈఓ బోర్గే బ్రెండే తో కలిసి ముఖ్యమంత్రి చర్చించనున్నారు. మధ్యాహ్నం 1.30 గంటలకు ఏఐ సమ్మిట్ వేదిక వద్దే యునైటెడ్ కింగ్ డమ్ కు చెందిన ప్రతినిధి బృందంతోనూ ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ కానున్నారు. బ్రిటన్ ఏఐ, ఆన్ లైన్ సేఫ్టీ విభాగం మంత్రి కనిష్క నారాయణ్, భారత్ లో యూకే హై కమిషనర్ లిండి కెమరాన్, వాతావరణం, సైన్స్ అండ్ టెక్నాలజీ మినిస్టర్ కౌన్సెలర్ శాలీ టేలర్ తదితరులతో ముఖ్యమంత్రి సమావేశమై వివిధ అంశాలపై చర్చించనున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు అరామ్కో ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అబ్దుల్ రెహమాన్ అయితుకైర్, అడోబ్ సీఈఓ శాంతనూ నారాయణ్, ఆటోడెస్క్ ఏఐ హెడ్ మైక్ హాలే తో ముఖ్యమంత్రి వేర్వేరుగా సమావేశం కానున్నారు. తరువాత ఢిల్లీ నుంచి చంద్రబాబు హైదరాబాద్ చేరుకోనున్నారు.

# మంచి ఫలితాలు సాధించారు

**- తెలంగాణ నేతలకు ఖర్గే, రాహుల్ ప్రశంసలు**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించారంటూ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, తెలంగాణ కాంగ్రెస్ నాయకులను అభినందించారు. ఢిల్లీలోని ఖర్గే నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, మల్లు భట్టివిక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, నామా నాగేశ్వరరావు ఆయనను కలిశారు. ఈ సమావేశంలో రాహుల్ గాంధీ కూడా ఉన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మున్సిపాలిటీలను కైవసం చేసుకున్నట్లు తెలంగాణ కాంగ్రెస్ నాయకులు వారి దృష్టికి తీసుకువెళ్లారు. ఫలితాలపై రాహుల్ గాంధీ, ఖర్గే అభినందించారు. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. సమావేశంలో భవిష్యత్తు కార్యాచరణపై చర్చించామని అన్నారు. తెలంగాణకు పార్టీ ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలుచేస్తామని స్పష్టం చేశారు. సమానత్వంతో కూడిన తెలంగాణ నిర్మాణానికి తాము కట్టుబడి ఉన్నామని అన్నారు. ప్రజా తెలంగాణ లక్ష్యాన్ని ముందుకు తీసుకువెళ్లే దిశగా కార్యాచరణను రూపొందించినట్లు తెలిపారు.

# మంత్రులు, ఐఏఎస్‌ల అవినీతి లెక్కలు సేకరిస్తున్నాం

- త్వరలోనే బయట పెడతామన్న బండి సంజయ్
- ఒవైసీ కళ్లల్లో ఆనందం కోసమే జీహెచ్ఎంసీ విభజించారు
- ఢిల్లీ పెద్దలకు మూటలు పంపించడానికే కాంగ్రెస్ అధికారంలో ఉందని విమర్శ
- 2029 నాటికి దేశంలో ఏ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండదని జోస్యం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ నేత, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తీవ్ర దుమారం రేపుతున్నాయి. కాంగ్రెస్ మంత్రుల అవినీతిపై ఆధారాలు సేకరిస్తున్నట్లు బండి సంజయ్ వెల్లడించారు. త్వరలోనే వివరాలు సేకరించి అవినీతి చిట్టాను బహిర్గతం చేస్తానని పేర్కొన్నారు. ఇక మంత్రులకు కొందరు ఐఏఎస్‌లు సహకరిస్తున్నారని వారి అవినీతి దందాలు కూడా త్వరలోనే బయటికి తెస్తానని తెలిపారు. మరోవైపు రాష్ట్రంలో బీజేపీని అడ్డుకోవాలని ప్రయత్నిస్తే వారి సంగతి చూస్తామని తీవ్ర హెచ్చరికలు చేశారు. మంత్రుల అవినీతికి కొంతమంది ఐఏఎస్ అధికారులే మధ్యవర్తులుగా ఉన్నారని బండి సంజయ్ సంచలన ఆరోపణలకు తెరతీశారు. అతి త్వరలోనే మంత్రుల కమీషన్ల చిట్టా, ఐఏఎస్ అధికారుల దందాలను బయటపెడతామని వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కలలు గన్న 2047 వికసిత్ భారత్ లక్ష్యాలు నెరవేరే వరకు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వమే కొనసాగుతోందని పేర్కొన్న బండి సంజయ్ ఐఏఎస్ అధికారులారా ఖబడ్దార్ అని హెచ్చరించారు. 2029 నాటికి దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ పాలన ఉండదని జోస్యం చెప్పారు. మంత్రి పదవి ఉందన్న అహంకారంతో బీజేపీని అడ్డుకోవాలని భావిస్తే వారి సంగతి చూస్తామని హెచ్చరించారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ నాయకులను తీవ్రంగా ఇబ్బంది పెట్టారని తెలిపారు. మంత్రుల మెడలు వంచి కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేసేలా చేస్తామని చెప్పారు. హైదరాబాద్, వరంగల్, ఖమ్మం కార్పొరేషన్లు సిద్దిపేట మున్సిపాలిటీ అభివృద్ధి కావాలంటే కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులే దిక్కు అని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఈ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో బీజేపీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. గత 2 ఏళ్ల కాంగ్రెస్ పార్టీ పాలనలో జీహెచ్ఎంసీ పరిధిలో తట్ట మొరం కూడా పోసిన దాఖలాలు లేవని.. హైదరాబాద్ నగర ప్రజలు అందరూ ఏకమై రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తిరగబడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రైజింగ్ పేరుతో రూ. 5.75 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని ప్రభుత్వం చెప్పిందన్న బండి సంజయ్ ఆ డబ్బులన్నీ ఎటుపోయాయని ప్రశ్నించారు. ఎంత మందికి ఉద్యోగాలు ఇచ్చారు. ఎన్ని యూనిట్లు మొదలుపెట్టారో తెలంగాణ ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. రెండు సార్లు దావోస్‌కు వెళ్లి తెలంగాణలో రూ. 2.15 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదుర్చుకున్నారని చెప్పారని వాటి ద్వారా ఇప్పటిదాకా ఎన్ని పెట్టుబడులు వచ్చాయి, ఎంత మందికి ఉద్యోగాలు ఇచ్చారని ప్రశ్నించారు. ఇది టీపీసీసీ కాదని టీ4సీ (తెలంగాణ కరప్షన్, కమీషన్, కలెక్షన్, కాంగ్రెస్) అని బండి సంజయ్ ఆరోపించారు. హైదరాబాద్ ఎన్నికల్లో నగరవాసులు కాంగ్రెస్? పార్టీని మూసీ నదిలో పడేయడం ఖాయమన్నారు. హైదరాబాద్ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి దిమ్మతిరిగే గుణపాఠం చెప్పబోతున్నారన్నారు. ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నేతలు 2 ఏళ్లలో ఏం చేశారో చెప్పాలని నిలదీయాలని హైదరాబాద్ ప్రజలకు బండి సంజయ్ పిలుపునిచ్చారు. తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఢిల్లీకి మూటలు పంపించడానికే ఉన్నారని అంతే తప్ప తెలంగాణ అభివృద్ధికి చేసిందేమి లేదని అన్నారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండా వారి ఉసురు తీసుకున్నారని అవి ప్రశ్నిస్తున్న వృద్ధులను జైలులో వేసేందుకు సిగ్గు లేదా అని మండిపడ్డారు. బీజేపీకి వ్యతిరేకంగా మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కలిసి పనిచేశాయని బండి సంజయ్ ఆరోపించారు. రెండు పార్టీలు కలిసి ఎన్ని కుట్రలు చేసినా కరీంనగర్ ప్రజలు మాత్రం వారి చెంప చెళ్లుమనిపించారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తులు కూడా కరీంనగర్ కార్పొరేషన్‌లో కుట్రలు చేశారని గెలిచిన కార్పొరేటర్లకు బ్లాంక్ చెక్కులు, కార్లను ఆఫర్ చేశారని సంచలన ఆరోపణలు చేశారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన పెద్ద నేతలు ఈ కుట్రలో భాగంగా ఉన్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏకపక్షంగా జీహెచ్ఎంసీని విభజించడంపై బండి సంజయ్ తీవ్రంగా మండిపడ్డారు. ప్రజాభిప్రాయ సేకరణ, అఖిలపక్ష సమావేశం, ప్రజాప్రతినిధుల అభిప్రాయం లేకుండానే నిర్ణయం తీసుకున్నారని ఆరోపించారు. జీహెచ్ఎంసీని ఎందుకు 3 కార్పొరేషన్లు చేశారో సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీకి భయపడి హైదరాబాద్‌లో హిందూ ఓట్లను చీల్చేందుకే జీహెచ్ఎంసీని మూడు ముక్కలు చేశారని విమర్శించారు. 1.5 కోట్ల జనాభా.. రూ. 40 వేల కోట్ల బడ్జెట్ ఉన్న ముంబై 2 కోట్ల జనాభా కలిగిన ఢిల్లీ, చెన్నై కార్పొరేషన్లను విభజించలేదని గుర్తు చేసిన బండి సంజయ్ జీహెచ్ఎంసీని ఎందుకు ముక్కలు చేశారని ప్రశ్నించారు. ఒవైసీ కళ్లల్లో ఆనందం కోసమే జీహెచ్ఎంసీని రేవంత్ రెడ్డి ముక్కలు చేశారని ఆరోపించారు.



# అబద్ధాల బడ్జెట్.. అప్పుల ఆంధ్రప్రదేశ్!

- సంక్షేమ పథకాలకు బాబు సర్కారు మంగళం
- సూపర్ సిక్స్ హామీలను గాలికి వదిలేశారని ప్రభుత్వంపై ఆరోపణ
- రాష్ట్ర ఆదాయం బాబు అండ్ కో జేబుల్లోకి వెళుతోందని ఘాటు వ్యాఖ్యలు
- సొంత ఆదాయాల వృద్ధిలో ఏపీ 22వ స్థానంలో ఉందని వెల్లడి
- నారా లోకేశ్ పైనా తీవ్ర స్థాయిలో జగన్ ధ్వజం



అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై స్పందించిన మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పని చేయకుండా ప్రచారం మాత్రం పీక్‌లో ఉందని తెలిపారు. తాడేపల్లి నివాసంలో మీడియాతో మాట్లాడిన వైఎస్ జగన్ బడ్జెట్‌లో అన్నీ అబద్ధాలు, చంద్రబాబు భజన మాత్రమే ఉందని ఎద్దేవా చేశారు. జీడీపీ, జీఎస్‌డీపీపై చంద్రబాబు సర్కార్ తప్పుడు లెక్కలు చెబుతోందని మండిపడ్డారు. కూటమి సర్కార్ ప్రవేశపెట్టిన బడ్జెట్ లెక్కలు నిజమే అయితే ఏపీ ప్రజలు తలసరి ఆదాయం పెరగాలి కదా అని ప్రశ్నించారు. తమ హయాంతో పోల్చితే ప్రస్తుతం రాష్ట్ర ఆదాయ పెరుగుదల చాలా తక్కువేనని జగన్ తెలిపారు. ఇక ఎన్నికలకు ముందు కూటమి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చకుండానే అన్నింటినీ అమలు చేసినట్లు చంద్రబాబు అబద్ధాలు చెబుతున్నారని ఆరోపించారు. కేంద్ర ఆదాయాన్ని 9.64 శాతం పురోగతి ఉంటే ఏపీ మాత్రం 1.97 శాతం ఉందని అన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలతో పోల్చితే 23 రాష్ట్రాల దిగువన ఏపీ ఉందని పేర్కొన్నారు. 2024-25లో దేశమంతా 9.8 శాతం వృద్ధిరేటు ఉంటే ఏపీ మాత్రం 11.75 శాతంతో అభివృద్ధిలో దూసుకుపోతోందని చంద్రబాబు చెపుతున్నారని 2025-26లో ఏపీ 10.75 శాతం ఉంటే దేశం మొత్తం 8 శాతమే మాత్రమే ఉందని చంద్రబాబు అబద్ధఆలు చెబుతున్నారని వైఎస్ జగన్ విమర్శించారు. రాష్ట్ర ఆదాయాన్ని చంద్రబాబు పక్కదోవ పట్టించారని మండిపడ్డారు. టీడీపీ నేతల వ్యవహారం దోచుకో, పంచుకో, తినుకో అన్నట్లుగా తయారైందని రాష్ట్రానికి ఉన్న వనరులన్నింటినీ దోచేస్తున్నారన్నారని ఆరోపించారు. చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్‌లకు ఒక విమానం, ఒక హెలికాప్టర్‌లు ఉన్నాయని తెలిపారు. కొలంబో వెళ్లి క్రికెట్ మ్యాచ్ చూస్తాడని ఆ తర్వాత రోజు ఉదయాన్నే విజయవాడ వస్తారని నారా లోకేష్‌పై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. ప్రైవేట్ విమానంలో కొలంబో వెళ్లి మ్యాచ్ చూశారని టీవీలో చూస్తే మ్యాచ్ కనిపించదా తాను టీవీలోనే మ్యాచ్ చూశానని చెప్పారు. రాష్ట్ర అప్పులపై పదే పదే గోబెల్స్ ప్రచారాలు చేస్తున్నారని వైఎస్ జగన్ మండిపడ్డారు. ఎన్నిసార్లు సాక్ష్యాలు, ఆధారాలు చూపించినా అవే అబద్ధాలు చెబుతున్నారని ఆరోపించారు. గత, ప్రస్తుత ప్రభుత్వాల హయాంలో ఎంత అప్పు ఉందనేదానిపై కాగ్ విడుదల చేసిన లెక్కలు చూసినా కనిపిస్తుందని జగన్ తెలిపారు. 2014లో రాష్ట్రం విడిపోయినపుడు ఏపీ అప్పులు రూ. 1,47,717 కోట్లు ఉండగా 2019లో చంద్రబాబు సర్కార్ దిగిపోయే నాటికి అవి రూ. 3,90,247 కోట్లకు చేరుకున్నట్లు జగన్ తెలిపారు. తమ 5 ఏళ్ల హయాంలో రూ. 3,31,671 కోట్లు అప్పులు చేశామని.. కానీ చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం గత 18 నెలల్లోనే రూ. 3,17,448 కోట్లని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రూ. 35 వేల కోట్ల బకాయిలు ఉన్నాయని జీతాలు పెంచకుండా వారితో ఆటలు ఆడుతున్నారని విమర్శలు చేశారు.

## బడ్జెట్‌లో ఎన్నికల హామీల అమలుకు
# నిధులు కేటాయించాలి

**- సీఎం రేవంత్ రెడ్డికి కేటీఆర్ బహిరంగ లేఖ**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సగం పదవీకాలం పూర్తికావస్తున్న తరుణంలో, ఇచ్చిన హామీల అమలుకు రాబోయే బడ్జెట్‌లో తగినన్ని నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గురువారం బహిరంగ లేఖ రాశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన 6 గ్యారెంటీలు, 420 హామీల అమలుకు ప్రభుత్వం ఈ బడ్జెట్‌లోనైనా చిత్తశుద్ధి చూపాలని, లేనిపక్షంలో ప్రజల పక్షాన ప్రభుత్వాన్ని నిలదీస్తామని ఆయన హెచ్చరించారు. ఆరు గ్యారెంటీల పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, వాటి అమలును పూర్తిగా పక్కన పెట్టిందని కేటీఆర్ తన లేఖలో విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో 95 శాతం ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉన్నాయని ఆరోపించారు. గత రెండు బడ్జెట్లలోనూ హామీల అమలుకు అవసరమైన కేటాయింపులు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని దుయ్యబట్టారు. ఈ నేపథ్యంలో 2026-27 బడ్జెట్‌లో అయినా మహిళలు, వృద్ధులు, విద్యార్థులు, యువత, రైతుల కోసం ఇచ్చిన హామీల మేరకు భారీగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రజల ఓపిక నశిస్తోందని, వారిని ఇకపై వేచి చూసేలా చేయవద్దని సూచించారు. కేవలం గ్యారెంటీలే కాకుండా, ఎన్నికలకు ముందు వివిధ డిక్లరేషన్ల రూపంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు ఇచ్చిన వాగ్దానాలను కూడా ప్రభుత్వం నిలబెట్టుకోవాలని కేటీఆర్ కోరారు. గత రెండేళ్లుగా ఆయా వర్గాలకు చెల్లించాల్సిన నిధులు, బకాయిలను ఈ బడ్జెట్‌లో చేర్చి వెంటనే విడుదల చేయాలని స్పష్టం చేశారు. ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని గుర్తుచేశారు. ఒకవేళ ఈ బడ్జెట్‌లో కూడా హామీల అమలుకు ప్రభుత్వం నిధులు కేటాయించకపోతే, రాష్ట్రవ్యాప్తంగా 'మోసకారి కాంగ్రెస్'ను ప్రజల పక్షాన ఎక్కడికక్కడ నిలదీస్తాం అని కేటీఆర్ తీవ్రంగా హెచ్చరించారు. తెలంగాణ సమాజం ఇంకెంతమాత్రం ఓపికపట్టే స్థితిలో లేదని, ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి తీసుకువస్తామని తన లేఖలో స్పష్టం చేశారు.

# నకిలీ వెబ్‌సైట్ల మాయాజాలం

**- సీపీ సజ్జనార్ కీలక సూచనలు**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రస్తుతం డిజిటల్ యుగం నడుస్తోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ), డిజిటల్ టెక్నాలజీ, క్లౌడ్ కంప్యూటింగ్, తదితర రంగాలు దూసుకెళ్తున్నాయి. అయితే సాంకేతికత పెరిగిన నేపథ్యంలో ఏ చిన్న సమాచారం కావాలన్నా వెంటనే గూగుల్ లేదా ఇతర సెర్చ్ ఇంజిన్ లను ఆశ్రయించడం సాధారణంగా మారింది. అయితే ఈ అలవాటే ఇప్పుడు సైబర్ నేరగాళ్లకు ఆయుధంగా మారింది. సెర్చ్ ఇంజిన్ వెబ్ సైట్లలో అగ్రస్థానంలో కనిపించినంత మాత్రాన అది అసలైన, సురక్షితమైన వెబ్‌సైట్ అని గుడ్డిగా నమ్మితే మోసపోయే ప్రమాదం ఉందని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ హెచ్చరికలు జారీ చేశారు. ఆన్ లైన్ మోసాల పట్ల ప్రజలు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని ఆయన సూచించారు.

### సెర్చ్ ఇంజిన్ ర్యాంకింగ్‌లతో మోసాలు.. తస్మాత్ జాగ్రత్త

ఏ చిన్న సమాచారం కావాలన్నా వెంటనే గూగుల్ లేదా ఇతర సెర్చ్ ఇంజిన్లలో వెతకడం మనకు అలవాటు. అయితే, ఈ అలవాటే సైబర్ నేరగాళ్లకు వరంగా మారుతోంది. సెర్చ్ ఇంజిన్లలో టాప్‌లో కనిపించే వెబ్‌సైట్లు లేదా 'స్పాన్సర్డ్' అని ఉన్న లింకులు అన్నీ సురక్షితమైనవి కావని గుర్తించాలి. కేవలం సెర్చ్ ఫలితాల్లో పైన కనిపించినంత మాత్రాన అది అసలైన వెబ్‌సైట్ అని గుడ్డిగా నమ్మితే నిలువునా మునిగిపోయే ప్రమాదం ఉంది.

### నకిలీ వెబ్‌సైట్ల మాయాజాలం..

సైబర్ ముఠాలు ఇప్పుడు అధునాతన 'సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్' (ఎస్ఈఓ) పద్ధతులను, పెయిడ్ యాడ్స్‌ను ఆసరాగా చేసుకుంటున్నాయి. ప్రభుత్వ పోర్టల్స్, బ్యాంకులు, ప్రముఖ ఈ-కామర్స్ సంస్థల పేర్లతో అచ్చం అసలైన వాటిని పోలి ఉండే 'ఫిషింగ్' వెబ్ సైట్లను సృష్టిస్తున్నాయి. వీటిని సెర్చ్ రిజల్ట్స్ లో అగ్రస్థానంలో ఉండేలా జాగ్రత్త పడుతున్నాయి. వినియోగదారులు కస్టమర్ కేర్ నంబర్ల కోసం లేదా పేమెంట్ సర్వీసుల కోసం వెతికినప్పుడు, ఈ నకిలీ లింకులు పైన కనిపిస్తాయి. అవి నిజమేనని నమ్మి క్లిక్ చేయగానే మోసం మొదలవుతుంది.

### వివరాలు ఇచ్చారో.. విలవిలలాడాల్సిందే

ఈ నకిలీ వెబ్‌సైట్లలోకి వెళ్లిన వెంటనే మీ వ్యక్తిగత వివరాలు, లాగిన్ పాస్‌వర్డ్‌లు లేదా బ్యాంకింగ్ వివరాలను నమోదు చేయమని అడుగుతారు. ఒకసారి మీరు ఆ సమాచారాన్ని ఇస్తే, క్షణాల్లో మీ ఖాతా ఖాళీ అయిపోతుంది. కేవలం ఆర్థిక నష్టమే కాకుండా, మీ పేరిట ఉన్న డాక్యుమెంట్లను దొంగిలించి 'ఐడెంటిటీ థెఫ్ట్'కు పాల్పడే అవకాశం కూడా ఉంది.

### రక్షణ మార్గాలు ఇవే..

యూఆర్ఎల్ చెక్ చేయండి. వెబ్‌సైట్ అడ్రస్‌ను క్షుణ్ణంగా పరిశీలించండి. స్పెల్లింగ్ చిన్న తేడా ఉన్నా అది నకిలీదని గుర్తించాలి.. నేరుగా టైప్ చేయండి. సెర్చ్ ఇంజిన్లలో వెతకడం కంటే, అధికారిక వెబ్‌సైట్ చిరునామా తెలిస్తే నేరుగా అడ్రస్ బార్‌లో టైప్ చేయడం సురక్షితం సెర్చ్ రిజల్ట్స్‌లో 'స్పాన్సర్డ్' లేదా 'యాడ్' అని ఉంటే వాటిని క్లిక్ చేసేటప్పుడు రెట్టింపు అప్రమత్తత అవసరం ఒకవేళ మీరు సైబర్ మోసానికి గురైనట్లు అనుమానం వస్తే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 కి కాల్ చేయండి లేదా ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయండి. గుర్తుంచుకోండి ఆన్‌లైన్ ప్రపంచంలో అప్రమత్తతే మీకు రక్షణ కవచం!" అని వీసీ సజ్జనార్ ట్వీట్ ద్వారా స్పష్టం చేశారు.

# "మే"లో కెవ్వుకేక



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఎండల తీవ్రత పెరిగింది. అలాగే బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతుంది. పగటి వేళ ఉష్ణోగ్రతలు ఇప్పటికే గరిష్టానికి చేరుకున్నాయి. కొంచెం తెల్లవారు జామున మాత్రమే చలి కనిపిస్తుంది. మిగిలిన అన్ని వేళల్లో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంది. వాతావరణ శాఖ అందించిన నివేదికల ప్రకారం రెండు తెలుగు రాష్ట్రాల్లో రానున్న కాలంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందని చెబుతున్నారు. అలాగే బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం వల్ల కొన్నిచోట్ల తేలికపాటి, మరొకొన్ని ప్రాంతాల్లో మోస్తరు వానలు పడతాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఆ తర్వాత మాత్రం మరింత ఎండలు తీవ్రమవుతాయని తెలిపింది.

### ఏపీలో పొడి వాతావరణం..

ఆంధ్రప్రదేశ్ లో నేడు కూడా పొడి వాతావరణం నెలకొని ఉంటుంది. ఉదయం వేళ దట్టమైన పొగమంచు ఏర్పడే అవకాశముంది. అలాగే పగటి ఉష్ణోగ్రతలు గురువారం కూడా 35 డిగ్రీలు నమోదయ్యే అవకాశముందని అమరావతి వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రధానంగా మార్చి నెల నుంచి ఆంధ్రప్రదేశ్ ఎండలు దంచి కొడతాయని అంటున్నారు. ఈసారి ఏపీలో నలభై ఎనిమిది డిగ్రీలు మార్చి, ఏప్రిల్ నెలలోనే టచ్ అవుతాయని అంటున్నారు. ఇక మే నెలలో ఎండల తీవ్రత ఎంతగా ఉంటుందో ఊహించుకుంటేనే భయమేస్తుంది. వర్షాలు పడిన తర్వాత ఎండల తీవ్రత మరింత పెరుగుతుందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిందేనని అంటున్నారు.

### వానలు - వడగళ్ల వాన..

మరొకవైపు తెలంగాణలోనూ గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతాయని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. తెలంగాణ వెదర్ మ్యాన్ రిపోర్టు కూడా ఈసారి అధికంగా ఎండల తీవ్రత ఉంటుందని, అయితే ఈ నెలాఖరులో వానలు పడే అవకాశముందని తెలిపారు. నేడు రాష్ట్రంలో పొడి వాతావరణం ఉంటుందని చెప్పింది. హైదరాబాద్ నగరంలోనూ పగటి ఉష్ణోగ్రతలు 30 డిగ్రీలు నమోదవుతున్నాయి. ఇక ఉత్తర తెలంగాణ జిల్లాల్లో అయితే 33 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. రాత్రి వేళ మాత్రం కనిష్టంగా 25 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కేవలం వర్షమే కాకుండా, కొన్ని జిల్లాల్లో వడగళ్ల తుపాను కూడా వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. వెదర్ మ్యాన్ అంచనా ప్రకారం వచ్చే వారం వాతావరణంలో భారీ మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఫిబ్రవరి 22, 23 మరియు 24 తేదీల్లో తెలంగాణ అంతటా ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. కొన్ని ప్రాంతాల్లో 20-40 మి.మీ వరకు మోస్తరు నుండి భారీ వర్షం పడే అవకాశం ఉంది. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు ప్రధాన జిల్లాల్లో వర్షం మరియు వడగళ్ల వాన కురుస్తుందని తెలిపారు.

# జిల్లాలోనే కౌన్సిలర్ రికార్డ్

- ఇండిపెండ్ అభ్యర్థి చేతిలో కాంగ్రెస్,బిఆరేఎస్ ఘోర పరాజయం
- పోతారవేణి శ్రీలత - క్రాంతి కుమార్ కు జిల్లాలోనే 474 ఓట్ల ఆధిక్యం
- కాంగ్రెస్,బిఆరెఎస్ అభ్యర్థులు చిత్తు చిత్తుగా ఓటమి .
- జిల్లా మొత్తం ఇండిపెండెంట్ అభ్యర్థి గురించే టాక్...
- కౌన్సిలర్ కు బోయిన్ పేట ప్రజల బ్రహ్మ రథం



**మంథని ( ప్రశ్న న్యూస్)** పెద్దపల్లి జిల్లాలోనే అత్యదిక మెజారిటీ వచ్చిన కౌన్సిలర్ గా రికార్డు సాధించారు. పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ పరిధిలో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో 6 వార్డు బోయిన్ పేటకు చెందిన పోతారవేణి శ్రీలత క్రాంతి కుమార్ అత్యదిక మెజారిటీతో ఓట్లతో గెలుపొందారు.690 ఓట్లతో 474 ఓట్ల మెజారిటీతో ప్రత్యర్థి పై గెలిచారు. కాంగ్రెస్, బిఆరెఎస్ అభ్యర్థులను చిత్తుగా ఓడించారు. పెద్దపల్లి జిల్లాలోనే అత్యదిక మెజారిటీ పోతారవేణి శ్రీలత - క్రాంతి కుమార్ లకు రావడం విశేషం. దీంతో అత్యదిక మెజారితో జిల్లాలోనే రికార్డ్ కు ఎక్కారు.జిల్లా మొత్తం ఇండిపెండెంట్ అభ్యర్థి గురించే టాక్ వినిపిస్తుంది. దీంతో 6 వార్డు లోని బోయిన్ పేట ప్రజలు బ్రహ్మ రథం పోతారవేణి శ్రీలత - క్రాంతి కుమార్ లకు బ్రహ్మ రథం పడుతున్నారు.

## రెండు ఖాళీ అయిన రాజ్యసభ స్థానాలలో బిసిలకే అవకాశం కల్పించలి

- కాంగ్రెస్ పార్టీ యొక్క చితశుద్దిని నిరూపించుకోవాలి
- బిసి విద్యార్థి జేఏసీ చైర్మన్ బొల్లెపల్లి స్వామి గౌడ్



**ఓయు(ప్రశ్న న్యూస్)** ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణంలో విలేకరులు ఏర్పాటు చేసిన సమావేశంలో బిసి విద్యార్థి జేఏసీ చైర్మన్ బొల్లెపల్లి స్వామి గౌడ్ మాట్లాతూ

తెలంగాణ రాష్ట్రం నుండి రెండు ఖాళీ అయిన రాజ్యసభ స్థానాల్లో బీసీలకు అవకాశం కల్పించి కాంగ్రెస్ పార్టీ యొక్క చితశుద్ధిని నిరూపించుకోవాలని బొల్లెపల్లి స్వామి గౌడ్ కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి అత్యంత సన్నిహితుడు నమ్మిన వ్యక్తి తెలంగాణ ఉద్యమకారుడు తెలంగాణ రాష్ట్ర బిల్లును పార్లమెంట్లో పాస్ చేయడంలో చాలా కీలక పాత్ర పోషించిన నాయకుడు మధు యాష్కి గౌడ్ కి మాజీ పీసీసీ అధ్యక్షుడు వి హనుమంతరావు ఈ ఇద్దరి సీనియర్ నాయకులకి అవకాశం కల్పించి బిసిల పట్ల కాంగ్రెస్ పార్టీ యొక్క చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని లేకుంటే రానున్న రోజులలో కాంగ్రెస్ పార్టీ మూల్యం చెల్లించుకోక తప్పదని బొల్లెపల్లి స్వామి గౌడ్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రఘు,శ్రవణ్, విగ్నేష్, సుభాష్, లక్ష్మణ్, సైదులు,మధు, అశోక్, రాకేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ బడ్జెట్‌పై అసెంబ్లీలో ప్రశంసల వర్షం

**- విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2026-27 బడ్జెట్ చర్చల సందర్భంగా విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహా ఇతర నాయకులను ప్రశంసిస్తూ, బడ్జెట్‌లోని భారీ కేటాయింపులను హైలైట్ చేశారు. రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర వైపు నడిపిస్తున్న ఈ బడ్జెట్‌ను 'ఆశలు, భరోసాల పవిత్ర పత్రం'గా అభివర్ణించారు.

### నాయకులకు హృదయపూర్వక ధన్యవాదాలు

సౌమ్య మొదటగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని 'దార్శనికుడు'గా కొనియాడారు. అగాధంలో ఉన్న రాష్ట్రాన్ని ఆకాశం వైపు నడిపిస్తున్నారని పేర్కొన్నారు.ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని ప్రజల పక్షాన నిలుస్తూ, గ్రామ స్వరాజ్యం ద్వారా ఆత్మగౌరవాన్ని పెంపొందిస్తున్నారనికీర్తించారు.ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవుల కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 3 లక్షల 32 వేల 205 కోట్ల రూపాయల భారీ బడ్జెట్‌తో గతాన్ని మరిచి, వర్తమానాన్ని చక్కదిద్దుతూ భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తున్నారని అన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని మానవీయ సంబంధాల మూర్తి'గా అభివర్ణించి, రాజకీయాల్లో హ్యూమన్ టచ్"ను నిరూపిస్తున్నారని, బడ్జెట్ సమావేశాల్లో ఎమ్మెల్యేల కుటుంబాలను ఆహ్వానించి కొత్త ఆత్మీయ సంస్కృతిని తీసుకొచ్చారని పేర్కొన్నారు.విచ్ఛిన్నమైన ఆర్థిక వ్యవస్థ నుంచి 'స్వర్ణాంధ్ర-2047' లక్ష్యం వైపు సాగుతున్న ఈ ప్రయాణంలో బడ్జెట్ ఒక మైలురాయి అని, రాష్ట్ర భవిష్యత్తును బంగారుమయం చేసే ఈ బడ్జెట్‌కు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నట్లు తంగిరాల సౌమ్య తెలిపారు.

## మైనారిటీ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే చదలవాడ

నరసరావుపేట, నరసరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు చదలవాడ అరవింద బాబు మైనారిటీ మరియు న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. నరసరావుపేట మండలం ములకలూరు గ్రామం వద్ద గల గతంలోని మైనారిటీ బాలికల వసతి గృహాలను కొనసాగించాలని, సిబ్బందిని కేటాయించాలని, అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని వినతి పత్రం ద్వారా కోరారు. అందుకు మంత్రి ఫరూక్ సానుకూలంగా స్పందించారు అని ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు పాత్రికేయులకు తెలిపారు.

## వాకర్స్ సమస్యలు పరిష్కరిస్తా

**-మంథని మున్సిపల్ చైర్ పర్సన్ ఒడ్నాల శ్రీనివాస్**

**మంథని** మంథని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వాకింగ్ చేస్తున్న వాకర్స్ సమస్యలను పరిష్కరిస్తానని మంథని మున్సిపల్ చైర్పర్సన్ ఓడ్నాల శ్రీనివాస్ అన్నారు. గురువారం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంథని మున్సిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికైన ఒడ్నాల శ్రీనివాసును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా మరో ఓపెన్ జీమ్ ను గ్రౌండ్లో ఏర్పాటు చేస్తానని, వాకింగ్ ట్రాక్ ను, జిమ్ ఏరియాను ప్రతిరోజు శుభ్రం చేసే విధంగా మున్సిపల్ సిబ్బందిని నియమిస్తానని, వాకర్స్ ఎదుర్కొంటున్న అన్ని సమస్యలను పరిష్కారం చేస్తానని, పట్టణంలో ఎవరికి ఎలాంటి సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. అవినీతి రహిత పాలన అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు ఎవరు ఏ సమస్య కోసం వచ్చిన డబ్బులు తీసుకోకుండా పనిచేస్తామని ఎవరూ డబ్బులు అడిగినా ఇవ్వకూడదని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో మంథని పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే విధంగా పాలకవర్గం పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అంకరి కుమార్, ప్రధాన కార్యదర్శి నాంపల్లి రమేష్, వాకర్స్ అసోసియేషన్ నాయకులు పోతరాజు సమ్మయ్య, అంకరి ప్రకాష్, కొమరోజు చంద్రమోహన్, గంధం ఆంజనేయులు, ఐలి రవి, అవదానుల మోహన్ శర్మ, సతీష్, మాచిడి జనార్ధన్, కుక్కుడ పు వేణు, కొంతం మోహన్, మాచిడి వీరశంకర్, డిష్ రవి, బంకు శ్రీను, ఎలుక సత్తిరెడ్డి, రాచర్ల నాగరాజు, లింగం నారాయణ, నగేష్, మంథని కరుణ కృష్ణ, వేల్పుల వెంకటస్వామి, తదిత రులు పాల్గొన్నారు. 32పోస్టు ఆఫీస్ లో ఖాతాదారుల సొమ్ము స్వాహా నర్సాపురం పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం మండలం పసలదీవి గ్రామంలోని పోస్ట్ ఆఫీస్ లో ఖాతాదారులు సొమ్ము 30 లక్షలు గోల్ మాల్ అయ్యాయి ప్రతినెల ఖాతాదారులు చెల్లించే రికరింగ్ , ఇతర సేవింగ్స్ పథకాల సొమ్మును వారి ఖాతాలకు జమ చేయకుండా పోస్ట్ మాస్టర్ పక్కదారి పట్టించాడు.ఖాతాదారుల పాస్ పుస్తకాల్లోని ఎంట్రీలకు కార్యాలయంలోని ఎంట్రీలకు తేడా ఉండటంతో ఈ అవినీతి బాగోతం బయటికి పొక్కింది. దీంతో ఖాతాదారులు పోస్ట్ ఆఫీస్ వద్ద ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న పోస్టల్ ఉన్నత అధికారులు విచారణ చేపట్టారు.

## పేదలకు ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**- సిపిఐ(ఎం) పార్టీ**

**సత్తుపల్లి :** ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం కాకర్లపల్లి గ్రామం నుండి సత్తుపల్లి తాసిల్దార్ ఆఫీస్ వరకు సిపిఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర సుమారు 300 మంది ఇల్లు, ఇళ్ల స్థలాలు లేని పేదలు సిపిఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర చేశారు ..ప్రజా సమస్యలను పరిష్కరించాలి అని అలానే ఇల్లు ఇళ్ల స్థలాలు పేదలకు ఇప్పించాలని ఎన్టీఆర్ కాలువను పూడ్చి ఇల్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని గత ఎనిమిది నెలల నుండి తాము పోరాడుతున్న జిల్లాకు చెందిన మంత్రులు, శాసన సభ్యరాలు పట్టించుకోవడంలేదని అవసరమైతే అసెంబ్లీని కూడా ముట్టడిస్తామన్నారు జిల్లా నాయకులు, డివిజన్ నాయకులు.. అనంతరం సత్తుపల్లి ఎమ్మార్వో ఆఫీస్ లో డీటీకి సమస్యల వినతి పత్రాన్ని అందజేశారు.

## జైలులో బాల్క సుమన్‌ను పరామర్శించిన హరీష్ రావు

**అదిలాబాద్** అదిలాబాద్ జిల్లా జైలుకు మాజీ మంత్రి హరీష్ రావు చేరుకున్నారు. బాల్క సుమన్ను పరామర్శించేందుకు అయన జైలుకి వెళ్లారు. ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి, భోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, మాజీ మంత్రి జోగు రామన్న, మాజీ ఎమ్మెల్యేలు దివాకర్ రావు, జీవన్ రెడ్డి తదితరులు హరీష్ రావుతో కలిసి లోపలికి వెళ్లారు.

## మా స్థలాలు ఇవ్వం..

**- మూసి బాధితులు**

**హైదరాబాద్** రూ.5000 కోట్లతో మూసీ నది ఒడ్డున భారీ గాంధీ విగ్రహం ఏర్పాటు కోసం ఈసి, మూసీ నదుల సంగమం వద్ద ఉన్న పది ఎకరాల భూసేకరణకు కాంగ్రెస్ ప్రభుత్వం నోటీసులు ఇచ్చింది.మూసీ నది ఒడ్డున గాంధీ విగ్రహ ప్రతిపాదన పై అక్కడి స్థానికులు మండిపడుతున్నారు. వివిధ మాధ్మమాలలో తమ గొంతు వినిపిస్తున్నారు.

బాధితులు మాట్లాడుతూ గాంధీ విగ్రహం కావాలంటే రేవంత్ రెడ్డి ఇంటి దగ్గర పెట్టుకోమని చెప్పండి. కష్టపడి పైసా పైసా కూడాబెట్టి మేము ఇల్లు కట్టుకుంటే మీ ఇష్టప్రకారం ఖాళీ చేయండి అంటే ఎలా ప్రశ్నించారు.మీరు మూసీని సుందరీకరణ చేసుకోడానికి 450 కుటుంబాలను రోడ్డు మీద పడేస్తాను అంటే మేము ఎక్కడికి వెళ్ళాలి. ప్రభుత్వమే ఇలా చేస్తే మేము ఇంక ఎవరికి చెప్పుకోవాలని అన్నారు.గాంధీ గారు ఏమైనా నాకు విగ్రహం కావాలని అడిగారా.. మీ గొప్పల కోసం మీరు చేసి మమ్మల్ని రోడ్డు మీద పడేస్తాను అంటే అది ఎక్కడి న్యాయం. మేము 14 సంవత్సరాల నుండి ఇక్కడ ఉన్నాము.. మీరు ఏమైనా చేసుకోండి ఇక్కడ నుండి వెళ్ళము. ఇన్ని సంవత్సరాల నుండి కూడా ఈఎంఐ కడుతున్నాము, ఇప్పుడు ఇంకో దగ్గరికి పోయినా మళ్లీ ఈ ఈఎంఐ కట్టి, ఆ ఈఎంఐ మేము కట్టలేమని అన్నారు.గాంధీ విగ్రహం కోసమని మొత్తం తీసేస్తామంటే మేము ఒప్పుకోమని అన్నారు.

లోన్ క్లియర్ అయి ఇల్లు మాకు వచ్చిందని సంతోషించేలోపే.. పేపర్లో గాంధీ విగ్రహం కోసం మా ఇల్లు ఖాళీ చేపిస్తున్నామని వచ్చింది. మాకు కనీసం నోటీసులు ఇవ్వలేదు, మేము పేపర్లో చూసి విషయాన్ని తెలుసుకున్నాం. రేవంత్ రెడ్డి ప్రభుత్వం 400లకు పైగా కుటుంబాలను రోడ్డునపడేయాలని చూస్తుంది. ఇక్కడ అందరూ ప్రభుత్వ ఉద్యోగులే ఉన్నారు.. మేమైతే భయపడి ఫైట్ చేయమనుకొని మమ్మల్ని బ్లాక్మెయిల్ చేసి ఖాళీ చేయిస్తున్నారు. ఇది ప్రభుత్వ భూమి కూడా కాదు.. పక్కా పట్టా ఉన్న ప్రైవేట్ స్థలం ఇది. గాంధీ విగ్రహం కావాలంటే కట్టుకోండి అంతే కానీ దానికోసం మా ఇల్లు ఇవ్వండి అంటే ఇవ్వమని అన్నారు.

## బీఆర్ఎస్‌ను ఓడించాడానికే కాంగ్రెస్‌తో దోస్తీ

**కాగజ్ నగర్** బీఆర్ఎస్ పార్టీకి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ దక్కకుండా చేయడమే మా లక్ష్యం ఉండేనని కాగజ్ నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు అన్నారు. బీఆర్ఎస్ అవకాశం ఇవ్వకూడదని కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చామని అయన అన్నారు.కాంగ్రెస్ పార్టీతో పొత్తు తప్పదని మా అధిష్టానంకి కూడా చెప్పి ఒప్పించాం. బీఆర్ఎస్ పార్టీకి మున్సిపల్ చైర్మన్ రాకుండా చేయడంలో మేము సక్సెస్ అయ్యామని అన్నారు.ముస్లిం మహిళను మున్సిపల్ చైర్మన్ చేస్తే తప్పేంటి. హిందూ మహిళ ను చైర్మన్ చేస్తామని ఎన్నికలకు వెళ్తే ప్రజలు 30 వార్డు లకు గాను మాకు 5 వార్డులే గెలిపించారు. అందుకే కాంగ్రెస్ పార్టీతో పొత్తు పెట్టుకొని ప్రజల అభీష్టం మేరకే ముస్లిం మహిళకు చైర్మన్ చేశామని అన్నారు.

## శివాజీ ఆశయాలు యువతకు ఆదర్శం

**- విలాసాగర్ గ్రామ సర్పంచ్ : ఏనుగుల కనకయ్య**

**- ఘనంగా ఛత్రపతి శివాజీ 396వ జయంతి వేడుకలు**



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** మహా వీరుడు, స్వరాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి వేడుకలను బోయినిపల్లి మండలం, విలాసాగర్ గ్రామ సర్పంచ్ ఏనుగుల కనకయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ మహారాజ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆయన పరాక్రమం, దేశభక్తి,స్వరాజ్య స్థాపనలో చేసిన విశేష కృషిని గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు స్మరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఏనుగుల కనకయ్య మాట్లాడుతూ “శివాజీ మహారాజ్ జీవితం ప్రతి భారతీయుడికి స్ఫూర్తిదాయకం.స్వాభిమానంతో, ధైర్యసాహసాలతో స్వరాజ్యాన్ని స్థాపించిన మహనీయుడు ఆయన. యువత ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజ సేవలో ముందుండాలి.

గ్రామ అభివృద్ధితో పాటు జాతీయ చైతన్యాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తాం. త్వరలోనే గ్రామంలో శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి కృషి చేస్తాం” అని తెలిపారు.జయంతి సందర్భంగా యువత శోభాయాత్రను నిర్వహించి దేశభక్తి నినాదాలతో గ్రామమంతా మార్మోగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏనుగుల కనకయ్యతో పాటు పాసికంటి వెంకటేష్, ఏనుగుల ప్రశాంత్ కుమార్, ఏనుగుల కొమురయ్య, వార్డు సభ్యులు దమ్మ వెంకటరమణ, జోగు శంకర్, పైండ్ల అనిల్, సుంకపాక చక్రవర్తి, బండారి రాములు, మారం ఉపేందర్, ఆకుల భూమయ్య, పొత్తూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

## కొదురుపాకలో ఏఎన్ఎంపై విచారణ

**- డీఎంహెచ్ఓ రజిత స్వయంగా దర్యాప్తు**




**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలం, కొదురుపాకలో ఏఎన్ఎం లక్ష్మిపై వచ్చిన ఫిర్యాదుపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డీఎంహెచ్ఓ) రజిత గురువారం విచారణ చేపట్టారు.బుధవారం మైలారం లాస్య తన బాబుకు టీకా వేయించేందుకు కొదురుపాక ఉపఆరోగ్య కేంద్రానికి వెళ్లినప్పుడు ఏఎన్ఎం లక్ష్మి దుర్భాషలాడిందని ఆరోపిస్తూ డీఎంహెచ్ఓకు ఫిర్యాదు చేయగా ఈ నేపథ్యంలో ఫిర్యాదును సీరియస్‌గా తీసుకున్న డీఎంహెచ్ఓ రజిత గురువారం గ్రామానికి చేరుకుని ప్రత్యక్షంగా విచారణ నిర్వహించారు.విచారణ సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ ప్రియాంక, ఫిర్యాదుదారులు, సంబంధిత సిబ్బంది హాజరై తమ వాదనలు వినిపించారు. అన్ని కోణాల్లో విషయాన్ని పరిశీలించి నివేదిక సిద్ధం చేస్తామని, నిజానిజాలు వెలుగులోకి వచ్చిన తర్వాత తగిన చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్ఓ రజిత తెలిపారు.

### దినేష్ గౌడ్ వ్యక్తిగత అంశాలకు

## విప్‌కు సంబంధం లేదు

**- గత 6 నెలల క్రితమే పీఏ పదవిని వీడిన దినేష్ గౌడ్**

**- ప్రభుత్వ విప్ ఆది,ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం**




**వేములవాడ (ప్రశ్న న్యూస్)** ఇటీవల కొన్ని సోషల్ మీడియా వేదికలు, మీడియా సంస్థలు వెంగల దినేష్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వ్యక్తిగత సహాయకుడు (పీఏ)గా కొనసాగుతున్నట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నాయి.దినేష్ గౌడ్ దాదాపు ఆరు నెలల క్రితమే స్వచ్ఛందంగా పీఏ పదవి నుండి తప్పుకున్నారు. సంబంధిత అధికారులచే నాలుగు నెలల క్రితమే ఆయన పేరు అధికారికంగా తొలగించబడింది.ఈ నేపథ్యంలో ఆయన వ్యక్తిగత విషయాలను రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యేకు అనుసంధానం చేయడం పూర్తిగా అసత్యం. తప్పుడు ప్రచారాన్ని తక్షణమే నిలిపివేయాలని కోరుతున్నాము. లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకోబడునని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేములవాడ కార్యాలయం పేర్కొంది.

## రాకీతో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

**విశాఖపట్నం** విశాఖ ఎయిర్పోర్ట్ లో ఆసక్తికర దృశ్యం చోటు చేసుకుంది. సుడి గాలి పర్యటనలు చేస్తున్న కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు.. విశాఖ లో ఫ్లీట్ రివ్యూ కార్యక్రమా న్ని ముగించుకుని డిల్లీ పయనం అయ్యారు. ఇదే సంధర్భంలో విశా ఖ విమానాశ్రయంకు చేరుకున్నా రు. వి.ఐ.పి లాంజ్ నుండి బయ టకు వస్తున్న సమయంలో అక్కడే విధులు నిర్వర్తిస్తున్న పోలీసు జాగి లం రాకీ.. రామ్మోహన్ నాయుడు కంట పడింది. స్వతహాగా పెంపు డు జంతువులు, సాధు జంతువు లు అంటే అమితమైన ప్రేమ కలి గిన రామ్మోహన్ నాయుడు.. రాకీ ను చూడగానే దగ్గరికి చేరిపోయా రు. రాకీ ను మచ్చిక చేసుకుని కరచాలనం చేసుకున్నారు. ఈ సంధర్భంగా అక్కడున్నవారితో పోలీసు జాగిలాల ప్రత్యేకతను వివరించారు. ఈ రోజు దేశంలో అనేక విమానాశ్రయాలలో భద్రత విషయంలో పోలీసు జాగిలాల పాత్ర ప్రత్యేకమైనదనీ అన్నారు. విశ్వాసం, విధేయతకు అవి కట్టు బడి ఉంటాయని తెలిపారు.

### అంతర్జాతీయ ఔషధ మొక్కల సదస్సులో

# పరంపర వైద్యుల పరిమళం

**- మూడవ రోజు ప్రత్యేక ఆకర్షణ**




ప్రసంగిస్తున్న సింహాచలం లక్ష్మణ స్వామి



ఆయుర్వేద పరంపర మూలికా వైద్య మహా సంఘం ప్రతినిధులు



సింహాచలం లక్ష్మణ స్వామి

**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ బేగంపేటలోని హోటల్ ది ప్లాజాలో ఫిబ్రవరి 12 నుంచి 14 వరకు ఇన్నోవేషన్స్ ఇన్ మెడిసినల్ ప్లాంట్స్ అండ్ నేచురల్ ప్రోడక్ట్స్ రీసెర్చ్ అనే అంశంపై మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు నిర్వహించబడింది. తెలంగాణ మెడిసినల్ ప్లాంట్స్ బోర్డు ఆరోగ్య వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆర్ బి వి ఆర్ ఆర్ మహిళా కళాశాల హైదరాబాద్ సొసైటీ ఫర్ కన్జర్వేషన్ అండ్ రిసోర్స్ డెవలప్మెంట్ ఆఫ్ మెడిసినల్ ప్లాంట్స్ న్యూఢిల్లీ సంయుక్తంగా ఈ సదస్సును నిర్వహించాయి.సదస్సును ముఖ్య అతిథి ప్రొఫెసర్ జె ప్రతాప్ రెడ్డి వైస్ చాన్సలర్ కాకతీయ విశ్వవిద్యాలయం ప్రారంభించి సదస్సు సావనీర్ ను ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా డాక్టర్ ఎ సోనిబాలా దేవి వైస్ చైర్పర్సన్, ఎండీ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తెలంగాణ మెడిసినల్ ప్లాంట్స్ బోర్డు పాల్గొన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా డాక్టర్ గోవింద్ ప్రతాప్ రావు అధ్యక్షుడు ఎస్సీఆర్డీఎంపీ న్యూఢిల్లీ ఎన్ రాజేంద్ర కుమార్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తెలంగాణ మెడిసినల్ ప్లాంట్స్ బోర్డు ప్రిన్సిపల్ డాక్టర్ జె అచ్యుత దేవి డాక్టర్ ఎస్ రవికిరణ్ తదితరులు హాజరయ్యారు. మొదటి రెండు రోజులలో శాస్త్రీయ చర్చలు పరిశోధనా పత్రాల సమర్పణలు ఔషధ మొక్కల ప్రదర్శనలు నిర్వహించబడ్డాయి.మూడవ రోజు కార్యక్రమం పరంపర వైద్యులు విశేషంగా పాల్గొనడం తో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆయుర్వేద పరంపర మూలిక వైద్య మహా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సింహాచలం లక్ష్మణస్వామి పరంపర వైద్యుల ప్రతినిధిగా సదస్సుకు హాజరై వేదికను అలంకరించి స్ఫూర్తిదాయక ఉపన్యాసం చేశారు. ఆయన మాట్లాడుతూ పరంపర జ్ఞానం ద్వారానే ఔషధ మొక్కల పరిరక్షణ సమర్థవంతంగా జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రకృతి జీవవైవిధ్యం ఔషధ మొక్కల అవసరం మరియు పరంపర వైద్యుల పాత్ర గురించి విపులంగా వివరించారు. పరంపర వైద్యులు ప్రకృతిని కాపాడేవారని, వారిని మరింత ప్రోత్సహించాలని సూచించారు. అతని ప్రసంగాన్ని సభలోని అతిథులు ఎంతో స్ఫూర్తిదాయకంగా అభివర్ణించారు.ఈ సందర్భంగా త్వరలో వెయ్యి ఔషధ మొక్కలతో బొటానికల్ గార్డెన్ ఏర్పాటు చేయాలనే సంకల్పాన్ని ప్రకటించారు. అవసరమైన మొక్కల డేటా సిద్ధంగా ఉందని, భూమి కేటాయిస్తే తమ ఆధ్వర్యంలో మొక్కలను పెంచి ప్రజలకు అందిస్తామని తెలిపారు. వనమూలికల అవగాహన శిబిరాలు, సెమినార్లు నిర్వహించేందుకు తమ సంఘాన్ని ఎప్పుడైనా సంప్రదించవచ్చని పేర్కొన్నారు. వారి సెల్ 99082 89830 సంప్రదించాలని సింహాచలం లక్ష్మణస్వామి అన్నారు.ఈ కార్యక్రమానికి ఆల్ హెర్బల్ ట్రెడిషనల్ ప్రాక్టీషనర్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి రఫీయుద్దీన్ కూడా పూర్తి సహకారం అందించారు. ఈ రెండు సంఘాల ఆధ్వర్యంలో పరంపర వైద్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పరంపర వైద్య అభివృద్ధికి ఈ సంఘాలు చేస్తున్న కృషిని పలువురు అభినందించారు.మూడో రోజు సంప్రదాయ వనౌషధ వైద్యులతో “మెడిసినల్ ప్లాంట్స్ అవేర్నెస్ ప్రోగ్రామ్” నిర్వహించారు. ప్రముఖ వక్తలుగా డాక్టర్ కె. నర్సింహా రెడ్డి (రిటైర్డ్ అదనపు డైరెక్టర్, ఆయుష్) డాక్టర్ సురేష్ జకోటియా (రిటైర్డ్ సీనియర్ మెడికల్ ఆఫీసర్, ఆయుష్) పాల్గొన్నారు మొత్తానికి మూడవ రోజు కార్యక్రమం పరంపర వైద్యుల విశేష భాగస్వామ్యంతో అత్యంత విజయవంతంగా సాగి సదస్సుకు ప్రత్యేక గుర్తింపును తెచ్చింది.మూడవ రోజు కార్యక్రమంలో పరంపర వైద్యులకు, పరంపర వైద్య సంఘాలకు భాగస్వామ్యం కల్పించినందుకు ఎన్ రాజేంద్ర కుమార్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తెలంగాణ మెడిసినల్ ప్లాంట్స్ బోర్డుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# సీఎం కప్‌తో క్రీడలకు ప్రోత్సాహం

**- ప్రభుత్వ విప్ : ఆది శ్రీనివాస్**

**- వేములవాడలో రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలు ముగింపు**





**వేములవాడ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సౌజన్యంతో రాజన్న సిరిసిల్ల జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 8వ తెలంగాణ రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలు గురువారం ముగిశాయి. ముఖ్య అతిథిగా హాజరైన విప్ ఆది విజేతలకు బహుమతులు అందజేశారు.ఆటల్లో గెలుపు--ఓటములు సహజమని, రెండింటినీ సమానంగా స్వీకరించే ధైర్యం క్రీడాకారుల్లో ఉండాలని ఆయన సూచించారు. క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని, ప్రభుత్వం సీఎం కప్ ద్వారా 45కి పైగా క్రీడలను ప్రోత్సహిస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడాభివృద్ధికి కట్టుబడి ఉన్నారన్నారు.

**విజేతలు**

బాలుర విభాగం -- ఖమ్మం (1), రంగారెడ్డి (2), వరంగల్ (3), ఆదిలాబాద్ (4).బాలికల విభాగం -- మహబూబ్‌నగర్ (1), వరంగల్ (2), నల్లగొండ (3), హైదరాబాద్ (4).వేములవాడలో క్రీడాకారుల కోసం 5 ఎకరాల స్థలం కేటాయించినట్లు, స్టేడియం నిర్మాణాన్ని పూర్తి చేస్తామని విప్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, పట్టణ అధ్యక్షుడు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, చొప్పదండి ప్రకాష్, మార్కెట్ కమిటీ చైర్మన్ రోండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, రాష్ట్ర వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు గజ్జెల రమేష్ బాబు, రాష్ట్ర కార్యదర్శి హనుమంత రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గిన్నె లక్ష్మణ్, జిల్లా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీకుమార్, జిల్లా కార్యదర్శి రాందాస్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

### గ్రామ ఐక్యతకు ప్రతీకగా

# ధార్మిక వేడుకలు దోహదపడతాయి

**- నీలోజిపల్లి గ్రామ సర్పంచ్ : అనుముల భాస్కర్ - అంగరంగ వైభవంగా శివ కళ్యాణోత్సవం**

**- పలు ఆలయాల్లో గడప,ప్రత్యేక పూజా కార్యక్రమాలు**

**- ఆధ్యాత్మిక వేడుకలతో కళకళలాడిన నీలోజిపల్లి గ్రామం**





**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినిపల్లి మండలంలోని నీలోజిపల్లి గ్రామం గురువారం ఆధ్యాత్మిక వేడుకలతో కళకళలాడింది. గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్ ఆధ్వర్యంలో పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, గడప కార్యక్రమాలు, శివ కళ్యాణ మహోత్సవం భక్తి శ్రద్ధలతో నిర్వహించబడ్డాయి.గురువారం ఉదయం 7 గంటలకు శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, పోచమ్మ తల్లి, నల్ల పోచమ్మ తల్లి, దుర్గమ్మ దేవాలయాల్లో గడప కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం ఉదయం 10 గంటల నుంచి శ్రీ నీలకంఠేశ్వర స్వామి సహిత ఆంజనేయ స్వామి ఆలయంలో శివ కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో గ్రామస్తులు, పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తుల కోసం ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించగా అందరూ అన్నప్రసాదం స్వీకరించి భగవంతుని కరుణాకటాక్షాలు పొందారు.ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు గ్రామంలో ఐక్యతను, భక్తి భావాన్ని పెంపొందిస్తాయని సర్పంచ్ అనుముల భాస్కర్ తెలిపారు. ప్రజల సహకారంతో కార్యక్రమాలు విజయవంతమయ్యాయని ఆయన పేర్కొన్నారు.వేడుకల సందడితో నీలోజిపల్లి గ్రామం భక్తి మయంగా మారింది.

### బొల్లారం మూలవాగులో

# ఇసుక తవ్వకాలు ఆపండి

**- తహశీల్దార్ కు గ్రామస్తుల వినతి**

**- వ్యవసాయ భూములకు కోత - గ్రామస్తుల అభ్యంతరం**





**వేములవాడ (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ రూరల్ మండలం,బొల్లారం గ్రామంలో ఇసుక తవ్వకాలపై ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గ్రామ పరిధిలోని మూలవాగులో జరుగుతున్న ఇసుక తవ్వకాలను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ గురువారం గ్రామస్తులు తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.గ్రామస్తుల ప్రకారం, అనుమతుల పేరుతో మూలవాగు నుంచి విచ్చలవిడిగా ఇసుక తరలించడం వల్ల వాగు పక్కనే ఉన్న వ్యవసాయ భూములు తీవ్రంగా కోతకు గురవుతున్నాయి. గ్రామానికి రక్షణగా ఉన్న గట్లు బలహీనపడి ఎప్పుడైనా గండి పడే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. వాగు సమీపంలోని గృహాలు కూడా దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు.ఈ సమస్యపై గతంలో అప్పటి జిల్లా కలెక్టర్‌తో పాటు ప్రస్తుత ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పందించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని గ్రామస్తులు గుర్తు చేశారు. అయితే హామీలకు విరుద్ధంగా ఇప్పటికీ ఇసుక తవ్వకాలు కొనసాగుతున్నాయని వారు అభ్యంతరం వ్యక్తం చేశారు.బొల్లారం గ్రామ పరిధిలో ఇకపై ఎలాంటి ఇసుక తవ్వకాలకు అనుమతులు ఇవ్వకూడదని, తమ గ్రామ మనుగడను కాపాడేలా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులు స్పందించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

### కొత్త రేషన్ కార్డులు

# మంజూరు చేయాలి : ఎర్ర విజయ్ రావు




**మేడ్చల్( ప్రశ్న న్యూస్ )** మేడ్చల్ మండలంలోని నిరుపేద ప్రజలందరికి వెంటనే కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని ఐఎన్టీయూసీ ఆటో యూనియన్ నాయకులు ఎర్ర విజయ్ రావు మండల తహసీల్దార్ వీరనాల భూపాల్ ను డిమాండ్ చేశారు. గురువారం ఆయన, మేడ్చల్ నియోజకవర్గ ఎస్సీ సెల్ ఏ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కర్రోళ్ల సంతోష్ లు తహసీల్దార్‌ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ పెరిగిన ధరల వల్ల నిరుపేదల కుటుంబాలు గడవడం భారంగా మారిందని, రేషన్ కార్డులు లేకపోవడం వల్ల ప్రభుత్వ రాయితీలు, సబ్సిడీలు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వీరికి ప్రభుత్వ తోడ్పాటు అవసరమని ఎర్ర విజయ్ రావు పేర్కొన్నారు. ఇప్పటికైనా ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు ఇవ్వాలని కోరారు.

### శ్రీకాళహస్తీశ్వరాలయంలో

# ఘనంగా సభాపతి కల్యాణం



**శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్)** శ్రీకాళహస్తీశ్వర స్వామివారి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా జరిగే సభాపతి కళ్యాణం నటరాజ స్వామి, శివకామ సుందరి దేవి అత్యంత వైభవంగా జరుగుతుంది. ఆలయంలోని ప్రత్యేక పూజలు, వేద మంత్రోచ్ఛారణలతో ఈ కల్యాణోత్సవం నిర్వహిస్తారు. నాట్యశాస్త్ర ఆదిగురువు అయిన నటరాజ స్వామికి, శివకామ సుందరికి జరిగే ఈ కళ్యాణం చూడటం విశేషం.అభిషేకం, ప్రత్యేక పూజలు, వేద మంత్రోచ్ఛారణలతో శివకామ సుందరి దేవి సమేత నటరాజ స్వామి కల్యాణోత్సవం నిర్వహించారు. అనంతరం ఆది దంపతులను మాడవీధుల్లో ఊరేగించారు. విశేష ఉత్సవాన్ని తిలకించేందుకు భక్తులు కూటమి ప్రభుత్వం బోర్డు నెంబర్లు తరలివచ్చారు. శ్రీకాళహస్తి పురవీధులు శివనామ స్మరణతో మార్మోగాయి. జరుగుతుంది.

# రాజ్యాధికారం దిశగా బీసీలు



**ఆర్మూర్ (ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో మన బీసీ అభ్యర్థి విజయం సాధించి మున్సిపల్ చైర్‌పర్సన్ గా ఎన్నికైన గోనె లహరి రఘు దంపతులను తెలంగాణ బిసి లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ తరపున రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మామిడి విఠల్ , నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు రాధాకిషన్ (అర్కే) ,రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఢోండి పవన్‌కుమార్‌లు ఘనం గా సన్మానించడం జరిగింది.ఈసందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మామిడి విఠల్ మాట్లాడుతూ రాజ్యాధికారం దిశగా బీసీ లు అడుగులు వేయడం శు భపరిణామం అభినందనీయం బీసీ ల అభ్యున్నతికి ఇది పునాది వంటిది అంతేకాకుండా మన బీసీల వల్లనే గ్రామ, పట్టన అభివృద్ధి సాధ్యం అని నిరూపించుకోవడానికీ రాజకీయాల లో ముందడుగు వేయడం ముఖ్యమైనది. ఆరోజుల్లో జ్యోతిరావు పూలే ,సావిత్రీబాయి పూలే బడుగు బాలహీనవర్గాల అభివృద్ధే దేశాభివృద్ధి అని,మహిళాసాధికారత కూడా దీనికి తోడుకావాలని వారు చేసినకృషి చాలగొప్పదని వారి యొక్క కలలను నేరవేర్చే భాద్యతగా బిసి లు దేశాభివృద్ధి సాధించాలని దానికి రాజకీయాలలో ముందడుగు వేయాలని బీసీలు విద్యా ఉద్యోగ రంగాలలో వ్యాపార రంగాలలో మంచి అభివృద్ధి సాగించాలని ఆయన కొరినారు. అంతేకాకుండ దమాషా ప్రకారం మనమెంతో మనకశీత బిసి రిజర్వేషన్ లు త్వరలోనే మనం సాధించాలని ,మనం గొప్ప ఆశయం తో ముందుకు అడుగులు వేయాలని ఆయన సూచించారు. జిల్లా అధ్యక్షుడు రాధాకిషన్ మాట్లాడుతూ మా ఆర్మూర్ పట్టణం లో మన బీసీ లు అధికారం లోకి రావటం శు భపరిణామం గాథ రెండు నెల ల కింద జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కూడా అత్యదిక సంఖ్యాలో బీసీలు సర్పంచులుగా గెలవడం అభినందనీయం అంతెకాకుండా మన ఆర్మూర్ నగర మునిసిపల్ చైర్ పర్సన్ గా ఎన్నికైనా మన బీసీ మహిళా గోనే లహరి రఘు,ఆర్మూర్ పట్టణా న్ని ఆదర్శవంతముగా తీర్చి దిద్దుతారని,ఈవిజయంలో కీలక పత్ర వహించిన దామోధర్ అన్న కి ప్రత్యేక అభినందనలు తెలియ జేసినారు.

# శివాజీ చూపిన మార్గమే స్ఫూర్తి

**- మల్కాపూర్ గ్రామ యువత - ప్రజలు**

**- ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు**



**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండలం, మల్కాపూర్ గ్రామంలో గురువారం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను గ్రామ ప్రజలు, యువకులు ఘనంగా నిర్వహించారు. శివాజీ మహారాజ్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు సమర్పిస్తూ ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమం సందర్భంగా గ్రామంలో జయజయధ్వానాలు మార్మోగాయి.ఈ సందర్భంగా మాట్లాడిన గ్రామ పెద్దలు, యువ నాయకులు శివాజీ మహారాజ్ జీవితం, పరిపాలనా విధానాలు, ధైర్యసాహసాలను స్మరించారు.స్వయంకృషితో మహారాజ్యాన్ని నిర్మించిన నాయకుడిగా, ప్రజల మనసుల్లో శాశ్వత స్థానం సంపాదించిన రాజుగా ఆయనను కొనియాడారు. రైతుల గౌరవం, మహిళల రక్షణ, సమానత్వం, న్యాయం ఆయన పాలనలో ముఖ్యమైన అంశాలని పేర్కొన్నారు.“సింహాలు తమ చరిత్రను తాము చెప్పుకోకపోతే, వేటగాడు చెప్పిన కథలే చరిత్రగా మిగిలిపోతాయి” అనే వ్యాఖ్యను ఉటంకిస్తూ, చరిత్రను సరిగా అధ్యయనం చేయాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. యువత శివాజీ మహారాజ్ జీవితం నుండి స్ఫూర్తి పొందాలని పిలుపునిచ్చారు.“నీ మతాన్ని అనుసరించు, పరమతాన్ని ద్వేషించకు” అనే సందేశం నేటి సమాజానికి ఎంతో అవసరమని తెలిపారు. ధైర్యం, నైతికత, ప్రజాసేవే శివాజీ చూపిన మార్గమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోమల్కాపూర్ గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, యువజన సంఘం సభ్యులు, రైతు నాయకులు, మహిళా సంఘ ప్రతినిధులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు భారీగా పాల్గొన్నారు.కార్యక్రమం అనంతరం దేశభక్తి నినాదాలతో వేడుకలు ముగిశాయి.

### కారును ధ్వంసం చేసిన వ్యక్తులపై

# చర్యలు తీసుకోవాలి

**- బాధితుల డిమాండ్**



మేడ్చల్ (ప్రశ్న న్యూస్ ) ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని డబిల్ పూర్ గ్రామంలో బుధవారం రాత్రి గ్రామానికి చెందిన సార మణికంఠ గౌడ్ కు చెందిన కారు బంపర్ ను అదే గ్రామంలోని గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసినట్లు బాధితుడు సార మణికంఠ గౌడ్ , బాధితుని తల్లి వసంత ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ గత మున్సిపల్ ఎన్నికలలో మా అభిమాన పార్టీకే మద్దతుగా నిలిచినందుకు బుధవారం రాత్రి కొంతమంది గుర్తుతెలియని వ్యక్తులు తమ కారు ముందు భాగాన్ని పూర్తిగా ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో గ్రామానికి పలువురు వ్యక్తుల నుంచి ప్రాణహాని ఉందన్నారు. ఇప్పటికైనా వెంటనే పోలీసులు స్పందించి తగు విచారణ జరిపించి కారును ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

# విప్ ధిక్కరించిన కాంగ్రెస్ కౌన్సిలర్

**- అనర్హత వేటు వేయాలని డీసీసీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి ఫిర్యాదు**

**- ఇస్నాపూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ కౌన్సిలర్ పట్లోళ్ల మాధవి పార్టీ ఫిరాయింపు.**

**- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని కాదని బీఆర్ఎస్ ఛైర్మన్ అభ్యర్థికి మద్దతు.**

**- బీఆర్ఎస్ మద్దతుతో వైస్-ఛైర్మన్ గా ఎన్నికైన వైనం.**

**- కౌన్సిలర్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని జిల్లా ఎన్నికల అధికారికి కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు.**





**పటాన్‌చెరు (ప్రశ్న న్యూస్)** ఇటీవల జరిగిన ఇస్నాపూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున గెలిచి, పార్టీ విప్ ను ధిక్కరించి బీఆర్ఎస్ కు మద్దతు తెలిపిన కౌన్సిలర్ పట్లోళ్ల మాధవిపై చర్యలు తీసుకోవాలని సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు తూర్పు నిర్మల జయప్రకాశ్ రెడ్డి (నిర్మల గౌడ్) డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.ఇస్నాపూర్ మున్సిపాలిటీ కౌన్సిలర్ గా కాంగ్రెస్ పార్టీ బీ-ఫామ్ పై పోటీ చేసిన శ్రీమతి పట్లోళ్ల మాధవి విజయం సాధించారు. అయితే, మున్సిపల్ ఛైర్మన్ ఎన్నిక సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారికంగా బలపరిచిన అభ్యర్థి నీలం కవితకు కాకుండా, ప్రలోభాలకు లొంగి బీఆర్ఎస్ ఛైర్మన్ అభ్యర్థి మోటె సుమలతకు మాధవి మద్దతు తెలిపారు. తద్వారా బీఆర్ఎస్ అభ్యర్థి ఛైర్మన్ గా గెలుపొందేందుకు మార్గం సుగమం చేయడంతో పాటు, ఆ పార్టీ మద్దతుతో మాధవి మున్సిపల్ వైస్-ఛైర్మన్ పదవిని దక్కించుకున్నారని నిర్మల గౌడ్ ఆరోపించారు.ఛైర్మన్ ఎన్నికకు ముందు కాంగ్రెస్ పార్టీ మాధవికి చట్టపరంగా విప్ జారీ చేసిందని ఆమె స్పష్టం చేశారు. ఆ విప్ ను మాధవి భౌతికంగా తీసుకోకపోయినా, వాట్సాప్ ద్వారా పంపిన మెసేజ్ ను చూశారని, ఇందుకు సంబంధించిన డిజిటల్ ఆధారాలు కూడా తమ వద్ద ఉన్నాయని తెలిపారు.పార్టీ విప్ ను ఉద్దేశపూర్వకంగా ధిక్కరించినందుకు గాను జిల్లా ఎన్నికల ముఖ్య అధికారికి కాంగ్రెస్ పార్టీ తరపున ఇప్పటికే అధికారికంగా ఫిర్యాదు చేసినట్లు డీసీసీ అధ్యక్షురాలు వెల్లడించారు. ఈ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని, ఎన్నికల అధికారి నిబంధనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుని మాధవి కౌన్సిలర్ సభ్యత్వాన్ని తక్షణమే రద్దు చేస్తారని ఆశిస్తున్నట్లు నిర్మల గౌడ్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

### గిరి ప్రదక్షిణ భక్తులకు మజ్జిగ సేవ

# ముందడుగు వేసిన ఏపీ గ్రామీణ బ్యాంక్



**శ్రీకాళహస్తి( ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ సేవా కార్యక్రమం శ్రీకాళహస్తీశ్వరుని శివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత వాయులింగేశ్వరుని పుణ్యక్షేత్రం యొక్క కైలాస గిరిప్రదక్షిణ సందర్భంగా భక్తుల సేవార్థం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు రీజినల్ మేనేజర్ ఎన్ కామేశ్వరరావు ఆదేశాల మేరకు పట్టణంలో గల శ్రీకాళహస్తి, పానగల్, తొట్టంబేడు బ్రాంచ్ ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక సేవా కార్యక్రమం నిర్వహించబడింది. భక్తులకు ఉచితంగా 10,000 చల్లని మజ్జిగ పాకెట్స్ ను, 5,000 వాటర్ బాటిల్స్‌ను పంపిణీ చేస్తూ సిబ్బంది సేవచేసారు ఉదయం నుంచే భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటం వల్ల, గిరిప్రదక్షిణ మార్గంలో ఈ సేవ భక్తులకు ఎంతో ఉపశమనం కలిగించింది వేడిలో నడిచే భక్తులకు దాహార్తి నివారణ కోసం మజ్జిగ పంపిణీ చేయడం పట్ల భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలు తమ సంస్థ యొక్క సమాజశీ పట్ల ఉన్న బాధ్యతలో భాగమని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడతామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్లు ఎం.వి. రమణయ్య ప్రతాప్ కుమార్,బి.నరేష్ అసిస్టెంట్ మేనేజర్లు అశోక్ గాంధీ, పవన్,సోనిక బ్యాంకు సిబ్బంది శ్రీనివాస ప్రసాద్, రమేష్,అప్రైజర్ కదూరు నాగరాజు పాల్గొన్నారు.

### ఘనంగా చత్రపతి శివాజీ

# జయంతి వేడుకలు



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్ )**మేడ్చల్ నగరంలోని కేఎల్ఆర్ కాలనీలో శివాజీ విగ్రహ వద్ద చత్రపతి శివాజీ మహారాజ్ యొక్క 399 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బిజెపి నాయకులు పాతూరి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఒక సామాన్య కింది స్థాయి అవల్దార్ కుటుంబం లో జన్మించిన చత్రపతి శివాజీ మహారాజు అంకుటిత దీక్ష సంకల్ప ఆత్మ విశ్వాసం తో భారత దేశంలో మొట్టమొదటి హిందూ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారన్నారు.ప్రపంచంలో నే విశాలమైన అతి కిరతక క్రూర విదేశీ హౌరంగా జేబ్ మొఘలాయి ముస్లిం దురాక్రమదారుల అరాచకాలు హత్యాచారమైన ఎదుర్కొని హిందువుల సర్వజనహితం కోసం ఆదర్శమైన శక్తి వంతమైన హిందూ సామ్రాజ్యాన్ని చత్రపతి శివాజీ నిర్మించడం జరిగిందన్నారు . అదే మార్గంలో పాకిస్తాన్ అఫగానిస్థాన్ బంగ్లా దేశ్ పోను హిందువులకు మిగిలి ఉన్న భారత్ ను శివాజీని ఆదర్శంగా తీసుకొని హిందు రక్షణ హితం మన బిడ్డల కొరకు లౌకిక సెక్యూలర్ మత్తు వదిలి హిందూ రాష్ట్రాన్ని నిర్మాణం చేసుకోవడానికి అన్ని ప్రాంతాల అన్ని కులాల హిందువులు సమిష్టిగా హిందూ రాష్ట్ర నిర్మాణం కోసం పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.ఆదిశగా ప్రతి ఒక్క భారతీయుడు కృషి చేయాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం నాయకులు మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నేత నక్క ప్రభాకర్ గౌడ్ బిజెపి నేతలు మురళిదర్ గుప్తా, మేడ్చల్ మాజీ సర్పంచ్ పాతూరి ప్రభాకర్ రెడ్డి, రామన్న శ్రీనివాస్ గౌడ్, రఘురామ్ పటేల్,చేరుకొమ్ము శ్రీనివాస్ గౌడ్, శ్రీనాధ్ రెడ్డి, మల్లికార్జున ముదిరాజ్ రమేష్ ముదిరాజ్ మధు ముదిరాజ్ మాజీ మేడ్చల్ సర్పంచ్, కెల్లర్ కాలనీ కమిటీ విజయ్ శివ రాములు, గౌడవెల్లి బాల్ రెడ్డి వేముల శ్రీనివాస్ రెడ్డి దేవా ప్రేమ్ దాస్ తదితరులు పాల్గొన్నారు

## అత్యాచార బాధితురాలిగా నటించడం సవాలే : నటి కని కుస్రుతి




తాప్సీ పన్నూ ప్రధాన పాత్రలో బాలీవుడ్ దర్శకుడు అనుభవ సిన్హా దర్శకత్వంలో తెరకెక్కిన 'అస్సి' (ఙూంంఱ) చిత్రంలో అత్యాచార బాధితురాలిగా నటించిన మలయాళ నటి కని కుస్రుతి తన పాత్ర గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. ఫిబ్రవరి 20న ఈ చిత్రం విడుదల కాబోతుండగా.. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా ఆమె మాట్లాడుతూ.. తాను ఈ చిత్రంలో 'పరిమ' అనే వివాహిత పాత్రలో నటించబోతున్నట్లు తెలిపింది. అత్యాచారానికి గురైన ఒక మహిళ అనుభవించే మానసిక వేదనను వేరొకరు పూర్తిగా అర్థం చేసుకోవడం అనేది చాలా కష్టమైన విషయం. అలాంటి పాత్రలో తాను నటించడం చాలా సవాలుతో కూడుకున్నది. ఒక నటిగా ఆ వేదనకు సాధ్యమైనంత దగ్గరగా వెళ్లడానికి ప్రయత్నించానని, కొన్ని క్షణాల్లో అది నిజంగా తనకే జరుగుతోందా అనేంతగా లీనమయ్యానని కని తెలిపారు. అయితే ఆ ట్రామాలోకి పూర్తిగా వెళ్లడం వల్ల వ్యక్తిగతంగా తనపై ప్రభావం పడుతుందనే ఉద్దేశంతో కొంత దూరం పాటించానని ఆమె వివరించారు. భారతదేశంలో పెరుగుతున్న ఒక మహిళగా ఇలాంటి దాడులు లేదా వేదనల గురించి అవగాహన ఉండటం తనకు సహజమని తెలిపిన కని.. తన సన్నిహితులు కూడా ఇలాంటి పరిస్థితులను ఎదుర్కోవడం వల్ల ఇది మన చుట్టూ ఉండే చేదు వాస్తవమని కని పేర్కొన్నారు. ఈ సినిమా ద్వారా భారతీయ న్యాయ వ్యవస్థలోని క్లిష్టతలను కూడా తాను అర్థం చేసుకున్నానని, కోర్టు విచారణల సమయంలో బాధితులు పాత గాయాలను మళ్లీ తలుచుకుంటూ ఎంత నరకం అనుభవిస్తారో తనకు అర్థమైందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఢిల్లీలో నివసించే పరిమ అనే మహిళ కిడ్నాప్‌కు గురై, సామూహిక అత్యాచారానికి గురైన తర్వాత ఆమె న్యాయం కోసం చేసే పోరాటం చుట్టూ ఈ చిత్ర కథ తిరుగుతుంది. ఈ చిత్రంలో తాప్సీ పన్నూ లాయర్‌గా నటించగా, మహమ్మద్ జీషన్ అయ్యూబ్, మనోజ్ పహ్వా, రేవతి తదితరులు కీలక పాత్రలు పోషించారు. దేశంలో రోజుకు సగటున నమోదవుతున్న 80 అత్యాచార కేసులను సూచిస్తూ ఈ చిత్రానికి 'అస్సి' (హిందీలో 80) అని పేరు పెట్టారు.



## సెప్టెంబర్‌లో సెట్స్‌పైకి 'లోక' సీక్వెల్

'లోక: చాప్టర్ 1' చిత్రంతో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకుంది మలయాళీ భామ కల్యాణి ప్రియదర్శన్. ఈ సూపర్ ఉమెన్ ఫాంటసీ థ్రిల్లర్‌లో ఆమె అభినయానికి సర్వత్రా ప్రశంసలు దక్కాయి. గత ఏడాది మలయాళంలో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా 'లోక: చాప్టర్ 1' రికార్డులు సృష్టించింది. ఈ నేపథ్యంలో ఈ సినిమా సీక్వెల్ గురించి ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇటీవలే ఓ ఈవెంట్‌లో పాల్గొన్న కల్యాణి ప్రియదర్శన్ సీక్వెల్‌లో తాను భాగమవుతున్నానని వెల్లడించింది. ప్రస్తుతం స్క్రిప్ట్‌వర్క్‌లో ఉన్న ఈ సినిమా సెప్టెంబర్‌లో సెట్స్‌పైకి వెళ్తుందని, సీక్వెల్‌లో విజువల్స్‌కు అధిక ప్రాధాన్యం ఉంటుందని.. కథ, కథనాలు మరింత ఉత్కంఠను పంచుతాయని తెలిపింది.

## తెలంగాణ నేపథ్యంలో 'క్రేజీ కల్యాణం'



సినిమాల ఎంపికలో అనుపమ పరమేశ్వరన్ తన ప్రాధాన్యతలను మార్చుకుంది. కొత్తదనం కలబోసిన కథల్ని ఎంచుకుంటూ పాత్రలపరంగా ప్రయోగాలకు సిద్ధమంటున్నది. తెలుగులో ఈ భామ నటిస్తున్న తాజా చిత్రం 'క్రేజీ కల్యాణం'. నరేష్ వీకే, తరుణ్‌భాస్కర్, అఖిల్ ఉడ్డెమారి ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. బద్రప్ప గాజుల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని బూసమ్ జగన్ నిర్మిస్తున్నారు. బుధవారం అనుపమ పరమేశ్వరన్ పుట్టిన రోజు సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో పెళ్లి కూతురుగా ముస్తాబై పట్టరాని ఆనందంతో డ్యాన్స్ చేస్తూ కనిపిస్తున్నది అనుపమ పరమేశ్వరన్.

పెళ్లి చుట్టూ సాగే ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌లో ఆమె కీర్తి అనే పాత్రలో కనిపిస్తుందని, తెలంగాణలోని పలు గ్రామీణ ప్రాంతాల్లో చిత్రీకరణ జరిపామని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి కెమెరా: శ్యామ్ ధూపాటి, సంగీతం: సురేష్ బొబ్బిలి, కథ, స్క్రీన్‌ప్లే, సంభాషణలు, దర్శకత్వం: బద్రప్ప గాజుల.

## లోక చాప్టర్ 2పై

### కళ్యాణి ప్రియదర్శన్ క్రేజీ న్యూస్



డొమినిక్ అరుణ్ దర్శకత్వం వహించిన మలయాళ ప్రాజెక్టు 'లోక చాప్టర్ 1 చంద్ర' . కళ్యాణి ప్రియదర్శన్ (ఖుశ్రీఖుఅఱ ౖాతీఱఖుఖుతీంష్ట్రుఅ), నస్లేన్ (చీఖుంశ్రీవఅ) హీరోహీరోయిన్లుగా నటించారు. 2025 ఆగస్టు 28న విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్‌ను షేక్ చేస్తూ నిర్మాతలకు కాసుల వర్షం కురిపించింది. లోక 5 పార్టుల సిరీస్‌గా రాబోతుందని ప్రమోషనల్ ఈవెంట్స్‌లో డొమినిక్ అరుణ్ టీం ఇప్పటికే ఓ వార్తను షేర్ చేసిందని తెలిసిందే.కాగా ఇటీవలే సీక్వెల్ లోక చాప్టర్ 2ను కూడా ప్రకటించేశారు. క్రేజీ సీక్వెల్‌పై ఆసక్తికర వార్తను షేర్ చేసింది కళ్యాణి ప్రియదర్శన్. 'ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్ నడుస్తుంది. 2026 సెప్టెంబర్ నుంచి షూటింగ్ మొదలవుతుందని భావిస్తున్నా. అవును నేను కూడా సీక్వెల్‌లో భాగం అవుతున్నా. సినిమా కోసం వెయిట్ చేయండి..'అంటూ చెప్పుకొచ్చింది. కళ్యాణి ప్రియదర్శన్ కామెంట్స్‌తో లోక చాప్టర్ 2పై అభిమానులు, మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచేస్తుంది. సీక్వెల్‌కు జేక్స్ బిజోయ్ సంగీతం అందించనున్నాడు. సెకండ్ పార్ట్‌లో టోవినో థామస్ హీరోగా నటించనుండగా.. డొమినక్ అరుణ్ డైరెక్ట్ చేయబోతున్నాడు. చాప్టర్ 1 బాక్సాఫీస్ వద్ద రూ.300 కోట్లకుపైగా వసూళ్లు రాబట్టి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలిచిన విషయం తెలిసిందే. మరి రెండో పార్ట్ ఎలాంటి వసూళ్లు రాబడుతుందనేది ఆసక్తికరంగా మారింది.

## అమ్మాయిల జోలికొస్తే..

### కన్నడలో 'ఓ అందాల రాక్షసి'కి సూపర్ రెస్పాన్స్




యాక్టర్‌గా, డైరెక్టర్‌గా, మ్యూజిక్ డైరెక్టర్‌గా మల్టీ టాలెంటెడ్ స్కిల్స్ ఉన్న షెరాజ్ మెహదీ స్వీయదర్శకత్వంలో హీరోగా నటించిన మూవీ 'ఓ అందాల రాక్షసి. విహాన్షి హెగ్డే, కృతి వర్మ హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రాన్ని స్కై ఈజ్ ది లిమిట్ బ్యానర్‌పై సురేందర్ కౌర్ నిర్మించారు.అమ్మాయిలపై వేధింపులు, అత్యాచారాలు చేసే వారికి ఎలాంటి శిక్షలు వేయాలి.. అమ్మాయిల జోలికొస్తే ఎలాంటి పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందనే నేపథ్యంలో తెరకెక్కిన ఓ అందాల రాక్షసి తెలుగులో జనవరి 2న విడుదలై మంచి స్పందన రాబట్టుకుంది. ఇప్పుడు కన్నడలో ఓ సుందర రాక్షసి టైటిల్‌తో విడుదలై అక్కడ కూడా మంచి రెస్పాన్స్ రాబట్టుకుంటోంది. ఈ మూవీలో సుమన్, తమ్మారెడ్డి భరద్వాజ, నేహా దేశ్ పాండే, అనంత్ బాబు, ప్రియా ఇతర కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రానికి షెరాజ్ మెహదీ మ్యూజిక్ అందించడం విశేషం

## డిటెక్టివ్ 'రాంబో' పాత్రలో?



సిద్ధు జొన్నలగడ్డకు గత రెండు చిత్రాలు అంతగా కలిసి రాలేదు. దీంతో ఆయన భారీ హిట్‌కోసం ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో 'ఏజెంట్ సాయిశ్రీనివాస ఆత్రేయ' ఫేమ్ ఆర్‌జేఎస్ స్వరూప్ దర్శకత్వంలో చేయబోతున్న చిత్రంపై ఎన్నో ఆశల్ని పెట్టుకున్నారు. అగ్ర నిర్మాత సూర్యదేవర నాగవంశీ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రానికి 'రాంబో' అనే టైటిల్‌ను ఖరారు చేసినట్లు తెలిసింది. ఓ సాధారణ యువకుడు అనుకోని పరిస్థితుల్లో డిటెక్టివ్ ఏజెంట్‌గా మారితే ఏం జరిగిందన్నదే చిత్ర కథాంశమని, వినోదంతో పాటు సస్పెన్స్ ప్రధానంగా నడుస్తుందని సమాచారం. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థలో సిద్ధు జొన్నలగడ్డ ఇప్పటికే 'డీజే టిల్లు' 'టిల్లు స్వేర్' వంటి బ్లాక్‌బస్టర్ హిట్స్‌ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తన లక్కీ బ్యానర్‌లో మరో హిట్ పక్కా దక్కుతుందనే నమ్మకంతో ఉన్నారు సిద్ధు జొన్నలగడ్డ.

## అదే నిజమైన విజయం

"మజిలీ' నా కెరీర్‌కి బ్రేక్‌నిచ్చింది. ఆ టైమ్‌లో మంచి ఆఫర్లొస్తున్నాయి. ఓ పెద్ద హీరోయిన్‌తో కలిసి నటించే ఛాన్స్ వచ్చింది. అయితే సెట్‌లో ఒకతను నాముందే 'ఇతన్ని ఎందుకు పిలిచారు' అంటూ అవమానపరిచేలా మాట్లాడారు. అనంతరకాలంలో నేను.. కీర్తి సురేష్ వంటి స్టార్ హీరోయిన్‌తో కలిసి 'ఉప్పు కప్పురంబు' అనే సినిమా చేశా. నా లైఫ్‌లో గొప్పగా ఫీలైన సందర్భం అది. నా దృష్టిలో అదే నిజమైన విజయం' అన్నారు సుహాస్. ఆయన శివానీ నగరంతో కలిసి నటించిన 'హే బల్‌వంత్' చిత్రం ఈ నెల 20న ప్రేక్షకుల ముందుకురానుంది.




గోపీ అచ్చర దర్శకుడు. బన్నీవాస్, వంశీ నందిపాటి థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. బుధవారం 'నాట్ ఏ టైటిల్' పేరుతో ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సుహాస్ పై విధంగా స్పందించారు. టైటిల్ మారినా ఈ సినిమా క్రియేట్ చేసే ఇంపాక్ట్ మారదని నిర్మాత వంశీ నందిపాటి తెలిపారు. తమ సంస్థకు తొలి చిత్రమిదని, విజయంపై పూర్తి నమ్మకంతో ఉన్నామని చిత్ర నిర్మాత బి.నరేంద్ర రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ సభ్యులందరూ పాల్గొన్నారు.

### యువ నాయకుడిపై

# ప్రజల విశ్వాసం ఫలించింది

- ప్రజా ఆశీస్సులతో గడ్డి ప్రదీప్ విజయం హర్షణీయం
- మిత్రుడు,వాయుపుత్ర మెడికల్ షాప్ నిర్వాహకులు : గడ్డం పవన్ కుమార్
- 14 వ డివిజన్ కార్పోరేటర్ గడ్డి ప్రదీప్ కు ఘన సన్మానం - శుభాకాంక్షలు



**కరీంనగర్ (ప్రశ్న న్యూస్)** కరీంనగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 14వ డివిజన్ కార్పొరేటర్‌గా భారీ మెజారిటీతో విజయం సాధించిన బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గడ్డి ప్రదీప్‌ను గురువారం వాయుపుత్ర మెడికల్ షాప్ నిర్వాహకులు, ఆయన స్నేహితుడు గడ్డం పవన్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గడ్డం పవన్ కుమార్ మాట్లాడుతూ "14వ డివిజన్ ప్రజలు గడ్డి ప్రదీప్ పై ఉంచిన విశ్వాసానికి ఈ భారీ మెజారిటీ నిదర్శనం. యువ నాయకుడిగా ఆయన ప్రజల సమస్యలను దగ్గరగా తెలుసుకొని,డివిజన్ అభివృద్ధి దిశగా కృషి చేస్తారని నమ్మకం ఉంది. డివిజన్ సమగ్ర అభివృద్ధి, మౌళిక వసతుల మెరుగుదల,ప్రజలకు అందుబాటులో ఉండే సేవల విషయంలో ఆయన ఆదర్శంగా నిలుస్తారు. మా తరఫున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నాం," అని అన్నారు.

## అపోర్స్ రిజర్వాయర్ నిర్వాసితులకు బకాయిలు పరిష్కరించండి

**- ఎమ్మెల్యే గౌతు శిరీష.**



పలాస (ప్రశ్న న్యూస్ )మహేంద్ర తనయ అపోర్స్ రిజర్వాయర్ కి సంబంధించి రేగులపాడు గ్రామానికి చెందిన నిర్వాసితులకు కొన్ని బకాయిలు ఉన్నందున వాటిని పరిష్కరించాలని సత్సంకల్పంతో ఎమ్మెల్యే గౌతు శిరీష మంత్రి అచ్చం నాయుడు కలెక్టర్ ప్రయత్నం వారి కృషి ఫలితం వలన ఈరోజు 58 మంది నిర్వాసితులకు 58 లక్షల రూపాయలు నగదు ఈరోజు వారికి చెల్లించడం జరిగింది. దీనితో ఇప్పటికే సర్వ వేగంగా జరుగుతున్న ఆపోర్ రిజర్వాయర్ పనులు మరింత వేగవంతంగా జరిపి 2027 నాటికి రిజర్వాయర్లో నీరు నెలపాలని ఎమ్మెల్యే గౌతు శిరీష సంకల్పం నెరవేర్చే దిశగా కోరారు కార్యక్రమంలో వజ్జ బాబురావు ,వీరికట్ల విట్టల్ రావు , మల్లా శ్రీనివాసరావుగారు,ఆర్ డి ఓ ,ఎమ్మార్వో గారు, ఈ ఈ శేఖర్ ,వంకల కూర్మారావు ,కుత్తమ్ లక్ష్మణ్ కుమార్ ,దువ్వాడ సంతోష్ కుమార్, కొర్ల విష్ణు, అవగాన దశరథరావు నిరవాసితులు మొదలగువారు పాల్గొనడం జరిగింది.

### విజన్ లక్ష్యాలకు అనుగుణంగా

# వీబీజీ రామ్ జీ పనులు

- ఉపాధి హామీలో పెండింగ్ పనులు పూర్తి చేయండి
- వీబీజీ రామ్ జీ పథకంపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు



**అమరావతి(ప్రశ్న న్యూస్)** స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా వీబీజీ రామ్ జీ పథకం కింద పనులు చేపట్టేందుకు తగిన కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్లు శ్రద్ధ పెట్టాలని సూచించారు. గురువారం అసెంబ్లీ ప్రాంగణంలోని సీఎం ఛాంబరులో వీబీ జీ రామ్ జీ పథకంపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. వచ్చే సంవత్సరం నుంచి అమల్లోకి రానున్న ఈ పథకాన్ని గ్రామీణ స్థాయిలో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి పనులతో అనుసంధానించాలని పేర్కొన్నారు. గ్రామీణ ఉపాధి హామీ కింద ఈ ఆర్థిక సంవత్సరంలో మిగిలి పోయిన పెండింగ్ పనులు తక్షణం పూర్తి చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో వేజ్ కాంపోనెంట్ కింద రూ.4,619 కోట్లు, మెటీరియల్ కాంపోనెంట్ కింద రూ.1,962 కోట్లు వ్యయం చేసినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. దేశవ్యాప్తంగా మెటిరియల్ కాంపోనెంట్ కింద వ్యయం చేసిన రాష్ట్రాల్లో ఏపీ అగ్రస్థానంలో ఉందని తెలిపారు. డిమాండ్ డ్రివెన్ పథకంగా వీబీ జీ రామ్ జీ కింద రాష్ట్రానికి అవసరమైన పనులు చేపట్టేలా కార్యాచరణ చేపట్టాల్సిందిగా ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు. ఈ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో సౌర విద్యుత్ వ్యవస్థలు, మౌలిక సదుపాయాలు, జల్ జీవన్ మిషన్ కింద మరమ్మత్తులు, గ్రామీణ ప్రాంతాల్లో గ్రంథాలయాలు, ఇతర ప్రజా భవనాల నిర్మాణం, ట్రాన్స్ పోర్టు షెడ్లు, పార్కింగ్ ప్రాంతాల అభివృద్ధి, కమ్యూనిటీ ఆస్తుల అభివృద్ధికి అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. అలాగే నీటి భద్రత, గ్రామీణ ప్రాంతాల్లో కీలకమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రజల జీవన ప్రమాణాలను పెంచేందుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, ప్రకృతి విపత్తులను ఎదుర్కోనేందుకు చేపట్టే పనులను కూడా ఈ పథకం కింద చేపట్టవచ్చని పేర్కొన్నారు.

### 200 మందికి ఉచితంగా

# మూడేళ్లపాటు 'సివిల్స్'లో శిక్షణ

- బ్రోచర్ను రిలీజ్ చేసిన మంత్రులు సత్యకుమార్, పార్థసారధి
- నిర్వాహకులకు మంత్రుల అభినందనలు



అమరావతి (ప్రశ్న న్యూస్) ఉచిత సివిల్స్ శిక్షణ దరఖాస్తుల స్వీకరణ బ్రోచరు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, సమాచార శాఖ మంత్రి పార్థసారధి సచివాలయంలో గురువారం విడుదల చేశారు. మంత్రి సత్య కుమార్ చాంబర్లో ఈ కార్యక్రమం జరిగింది. చలసాని బలరామ ప్రసాద్ (సీబీఆర్) అకాడమీ ద్వారా ఎంపిక కాబోయే 200 మంది అభ్యర్థులకు మూడేళ్లపాటు ఉచిత వసతి, బస సదుపాయాలతో శిక్షణ ఇవ్వడాన్ని మంత్రులు స్వాగతించారు. యూపీపీఎస్సీ, ఏపీపీఎస్సీ (ఐఏఎస్, ఐపీఏస్, గ్రూప్-1,2) ఇతర ఉద్యోగ నియామకాలకు అభ్యర్థులను సన్నద్ధం చేస్తామని డాక్టర్ లక్ష్మయ్య (ఐఏఎస్ స్టడీ సర్కిల్ ) వెల్లడించారు. 200 మందిలో వంద మంది అమ్మాయిలు ఉంటారని పేర్కొన్నారు. వచ్చేనెల 15న అమ్మాయిలు, ఏప్రిల్ 5న యువకులకు విడివిడిగా శిక్షణ కోసం ఎంపిక రాత పరీక్షలు నిర్వహించనున్నారు. వీటి ద్వారా ఎంపిక చేసిన వారికి మౌఖిక పరీక్షలు కూడా జరుపుతారు. వీటిల్లో చూపించే ప్రతిభ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు

**విజయవాడ, వినుకొండలో శిక్షణ కేంద్రాలు**

విజయవాడలోని కేశీద్రంలో అమ్మాయిలకు, వినుకొండలోని కేంద్రంలో అబ్బాయిలకు శిక్షణ ఇస్తారు. ప్రముఖ సామాజిక సేవకుడు చలసాని బలరామ ప్రసాద్ (84 ఏళ్లు) అభ్యర్థులకు ఉచిత భోజన, బస సదుపాయాన్ని కల్పిస్తుండగా డాక్టర్ లక్ష్మయ్య ఐ ఎ. ఎస్ స్టడీ సర్కిల్ వారు ఉచితంగా శిక్షణ ఇస్తారు. ఒక్కో అభ్యర్థికి మూడేళ్లపాటు ఉచిత వసతి, బస సదుపాయాలతో శిక్షణ ఇచ్చినందుకు సుమారు రూ.10 లక్షల వరకు వ్యయమవుతుంది.

**మంత్రి సత్యకుమార్ స్ఫూర్తితో**

మంత్రి సత్యకుమార్ యాదవ్ చొరవ, ఔదార్యంతో ధర్మవరం నియోజకవర్గం నుంచి ఎంపికచేసిన 28 మంది అమ్మాయిలు ప్రస్తుతం సివిల్స్ కు ఉచితంగా గత 9 నెలల నుంచి హైదరాబాదులో డాక్టర్ లక్ష్మయ్య సంస్థ ద్వారా శిక్షణ పొందుతున్నారు. మరో రెండేళ్లపాటు వీరికి ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నారు. ఈ స్ఫూర్తి కొనసాగింపుగా మరో 200 మందికి శిక్షణ ఇచ్చే కార్యక్రమం జరగబోతుంది.బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ఆదినారాయణరెడ్డి, వరదరాజుల రెడ్డి, కూడా పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి

- ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)




జగ్గయ్యపేట (ప్రశ్న న్యూస్) చత్రపతి శివాజీ మహారాజ్ 396వ జయంతి సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలోని హిందూ చైతన్య వేదిక జగ్గయ్యపేట శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు. ఈ సందర్భంగా చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి హిందూ చైతన్య వేదిక సభ్యులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూస్వరాజ్య స్థాపకుడు చత్రపతి శివాజీ మహారాజ్ దేశభక్తి, ధైర్యసాహసాలు, పరిపాలనా నైపుణ్యం ప్రతి ఒక్కరికి ఆదర్శమని పేర్కొన్నారు. యువత ఆయన స్ఫూర్తిని తీసుకుని దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నూకల కుమార్ రాజా, వెంగళరావు, సంకా వెంకట్రావు, సంకా భాస్కరరావు, అల్లీ రవిచంద్, షేక్ ఇజాజ్, పున్నా ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా చేనేత స్టాళ్లను సందర్శించిన: హోం మంత్రి అనిత



అమరావతి (ప్రశ్న న్యూస్)అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హ్యాండ్లూమ్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ (ఆప్కో) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేనేత వస్త్రాల స్టాళ్లను గురువారం హోం మంత్రి అనిత సందర్శించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల చేనేత కళాకారుల నైపుణ్యానికి ప్రతిరూపాలుగా నిలిచే ఉత్పత్తులు సందర్శకులను ఎంతో ఆకట్టుకుంటున్నాయని మంత్రి అనిత పేర్కొన్నారు. పొందూరు ఖాదీ, వెంకటగిరి, ధర్మవరం పట్టు చీరల నుండి మంగళగిరి, బందరు (మచిలీపట్నం) మరియు మాధవరం చేనేత వస్త్రాల వరకు అద్భుతమైన కలెక్షన్లు ఇక్కడ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. చేనేత రంగాన్ని ప్రోత్సహించడం, మన నేతన్నల శ్రమకు తగిన గుర్తింపునివ్వడం మనందరి బాధ్యత అని మంత్రి అనిత పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమం మరియు ఉత్పత్తుల ప్రోత్సాహానికి కట్టుబడి ఉందని ఆమె స్పష్టం చేశారు. ఈ స్టాళ్లు బడ్జెట్ సమావేశాలకు హాజరైన ప్రజాప్రతినిధులు, అధికారులు సందర్శకులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి.

### ఘనంగా అప్పన్న సోదరి

# పైడితల్లమ్మ పరమహోత్సవం

- నూతన వస్త్రాలు సమర్పించిన గంట్ల సింహాద్రి నాధుడు సోదరి
- అడవివరంతోపాటు 14 పరిసర గ్రామాల ప్రజలు ఆరాధ్య దైవం



**సింహాచలం(ప్రశ్న న్యూస్)** శ్రీ పైడితల్లి అమ్మవారి పరసమహోత్సవము అత్యంత వైభవంగా నిర్వహించారు. గురువారం తెల్లవారుజామున సింహాచలం దేవస్థానం కు చెందిన అర్చకులు అమ్మవారిని సుప్రభాత సేవతో మేలుకొలిపి ఆరాధన గావించారు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం కల్పించారు. కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా ఈ అమ్మవారు అప్పన్న చరిత్రలో అత్యంత ప్రాచుర్యం పొందారు. ప్రతి ఏటా సింహాద్రినాథుడు పైడితల్లి అమ్మవారి కుమార్తెను వివాహం ఆడటం ఆనవాయితీగా వస్తుంది..లోక కళ్యాణార్థం నిర్వహించే అప్పన్న వార్షిక కళ్యాణము ఎంతో వైభవంగా నిర్వహిస్తారు. పైడితల్లి అమ్మవారిని పరస మహోత్సవం సందర్భంగా పెద్ద ఎత్తున గ్రామస్తులు భక్తులు అమ్మవారును దర్శించుకున్నారు.సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు ..ప్రత్యేక ఆహ్వానితులు. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు డాక్ యార్డ్ అసోసియేషన్ అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు అమ్మవారికి నూతన వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు పైడితల్లి అమ్మవారు అత్యంత మహిమాన్వితులని నిరంతరం భక్తులకు అండగా ఉంటారని గంట్ల శ్రీనుబాబు పేర్కొన్నారు

## కజారియా సెరామిక్స్ లిమిటెడ్ సి ఓ ఓ ఎస్పీ రాజేంద్రన్ సి ఐ ఐ తిరుపతి జోన్ చైర్మన్‌గా నియమితులయ్యారు




ఎక్సాఫ్లూయెన్స్ ఇంక్ సి ఓ ఓ టిఎన్ శ్రీనివాసులు సి ఐ ఐ తిరుపతికి వైస్ ఛైర్మన్‌గా ఉంటారు తిరుపతిరాయలసీమ ప్రాంతానికి ప్రత్యేక ఆర్థిక మండలి కేంద్రంగా తిరుపతిని మార్చడంపై ప్రభుత్వం దృష్టి సారించింది" అని జిల్లా కలెక్టర్ నొక్కి చెప్పారుతిరుపతి(ప్రశ్న న్యూస్) జిల్లా ఇప్పుడు రాయలసీమ ప్రాంతానికి ప్రత్యేక ఆర్థిక మండలికి కేంద్రంగా ఉంది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రాంతంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నాయి" అని తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్ ఈరోజు తిరుపతిలోని హోటల్ తాజ్‌లో జరిగిన "తిరుపతి ప్రాంతం యొక్క పారిశ్రామిక పరివర్తన"పై సి ఐ ఐ తిరుపతి జోన్ వార్షిక సమావేశం సెషన్‌లో ముఖ్య అతిథి ప్రసంగం చేస్తూ అన్నారు.తిరుపతి జిల్లా పారిశ్రామిక పరివర్తనపై ఈ సకాలంలో చర్చను నిర్వహించినందుకు సి ఐ ఐ ని అభినందిస్తూ, గత 15-20 సంవత్సరాలలో, నెల్లూరు, తిరుపతి చెన్నై మధ్య ప్రాంతం వేగవంతమైన పారిశ్రామిక అభివృద్ధిని సాధించిందని, 2000 సంవత్సరానికి ముందు, ఈ ప్రాంతంలో ఎక్కువ పరిశ్రమలు లేవని ఆయన పేర్కొన్నారు. 2004 నుండి, ఉద్యానవన రంగంలో సంస్కరణలు సూక్ష్మ-నీటిపారుదల సౌకర్యాల లభ్యత కారణంగా, మామిడి వంటి పంటలపై ఆధారపడిన ఆహార ప్రాసెసింగ్ యూనిట్లు 2005 మరియు 2015 మధ్య విస్తరించాయి. తిరుపతి ప్రాంతం చెన్నై బెంగళూరు వంటి రెండు మెట్రో నగరాలకు ఫీడర్ ప్రాంతంగా పనిచేస్తుందని ఆయన అన్నారు.

## తెలంగాణ మీడియా అకాడమీలో భూహక్కులు--వ్యవసాయంపై వర్క్‌షాప్



**కొడిమ్యాల (ప్రశ్న న్యూస్)** తెలంగాణ సోషల్ మీడియా ఫోరం ఆధ్వర్యంలో నాంపల్లిలోని తెలంగాణ మీడియా అకాడమీలో 'భూహక్కులు, వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి--పర్యావరణం' అంశాలపై వర్క్‌షాప్ నిర్వహించారు. సుమారు 300 మంది జర్నలిస్టులు పాల్గొన్నారు.ముఖ్య అతిథి రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి భూ రికార్డుల ప్రక్షాళన, 'భూభారతి' పథకం ద్వారా రైతులకు చట్టబద్ధ హక్కులు అందుతున్నాయని తెలిపారు. రైతు కమిషన్ సభ్యుడు భూమి సునీల్ భూ చట్టాలు, అప్పీల్ విధానాలపై వివరించారు.జర్నలిస్టుల నైతిక నియమావళిపై అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, గ్రామీణ--రెవెన్యూ అంశాలపై శిరందాస్ ప్రవీణ్ కుమార్, డిజిటల్ రిపోర్టింగ్‌పై కలమండ శరత్ మాట్లాడారు. నాబార్డు మాజీ సీజీఎం మోహనయ్య, పర్యావరణ శాస్త్రవేత్త బీవీ సుబ్బారావు పర్యావరణ పరిరక్షణపై ప్రసంగించారు. అకాడమీ కార్యదర్శి నాగులపల్లి వెంకటేశ్వరరావు హాజరయ్యారు.జగిత్యాల జిల్లా నుండి రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో డిజిటల్ మీడియా జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద వేణుగోపాల్ గౌడ్,ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొమ్ము గణేష్,జాతీయ నాయకులు సయ్యద్ నిజాముద్దీన్,ఉమ్మడి కరీంనగర్ జిల్లా సభ్యులు చెన్న దేవేందర్, బల్ల చిన్న అంజయ్య తదితరులు పాల్గొని సర్టిఫికెట్లు అందుకున్నారు.

## ఉప్పల్ మీడియా క్లబ్ నూతన కమిటీకి ఘన సన్మానం

- బండారి శ్రీవాణి వెంకటరావు అభినందనలు



**ఉప్పల్ (ప్రశ్న న్యూస్)** ఉప్పల్ మీడియా క్లబ్( ప్రింట్ ఽ ఎలక్ట్రానిక్ మీడియా) నూతన కమిటీ కార్యవర్గ సభ్యులు రామంతపూర్ డివిజన్ పూర్వ కార్పొరేటర్ బండారి శ్రీవాణి వెంకటరావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె నూతన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా బండారి శ్రీవాణి వెంకటరావు మాట్లాడుతూ,సమాజంలో ప్రజలకు నిజమైన సమాచారం చేరవేయడంలో మీడియా పాత్ర అత్యంత కీలకం. ప్రజా సమస్యలను నిష్పక్షపాతంగా వెలుగులోకి తీసుకువచ్చి, ప్రజల గొంతుకగా నిలబడాల్సిన బాధ్యత మీడియాపై ఉంది. ఉప్పల్ మీడియా క్లబ్( ప్రింట్ ఽ ఎలక్ట్రానిక్ మీడియా) నూతన కమిటీ సభ్యులు సామాజిక బాధ్యతతో, ప్రజా ప్రయోజనాల కోసం పనిచేయాలని ఆకాంక్షిస్తున్నాను.ప్రజల సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించడంలో మీడియా సహకారం చాలా అవసరం. ఉప్పల్ ప్రాంత అభివృద్ధికి సంబంధించి మీడియా ప్రతినిధులు ఎల్లప్పుడూ నిర్మాణాత్మకంగా సహకరించాలని కోరుకుంటున్నాను. ఉప్పల్ ప్రింట్ ఽ ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ చేసే మంచి కార్యక్రమాలకు నా పూర్తి మద్దతు ఎప్పుడూ ఉంటుంది అని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ఉప్పల్ ప్రింట్ ఽ ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్ట్ వడ్డేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

# అధికారం కోసం దిగజారిన పార్టీలు

**- ఇది ప్రజాస్వామ్యమా.?**
**ఇంతటి దానికి ఎన్నికలు ఎందుకు.?**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో రాజకీయ చైతన్యం ఎక్కువగా ఉంటుంది. ప్రజల ఆలోచన విధానం అద్భుతంగా ఉంటుంది. అందువల్లే అంతటి తెలంగాణ ఉద్యమంలో ప్రజలు మూకుమ్మడిగా పాల్గొన్నారు. ఎన్ని రకాల ఒత్తిళ్లు ఎదురైనప్పటికీ వెనకడుగు వేయకుండా ముందుకు సాగారు. స్వరాష్ట్ర సాకారం అయిన తర్వాత తెలంగాణ ప్రజల్లో రాజకీయ చైతన్యం మరింత పెరిగింది. అందువల్లే ఏ ఎన్నికల్లో కూడా అధికార పక్షాన్ని చిన్నచూపు చూడలేదు. అలాగని ప్రతిపక్షానికి రిక్తహస్తం చూపించలేదు. అధికార పార్టీతోపాటు ప్రతిపక్ష పార్టీ కూడా బలంగా ఉండాలని కోరుకున్నారు. ఉదయం లేస్తే పరస్పరం తిట్టుకునే రాజకీయ పార్టీలు, దుమ్ము ఎత్తిపోసుకునే నాయకులు అధికారం కోసం మాత్రం అడ్డదారులు తొక్కుతున్నారు. ప్రజలు వేసిన ఓటును అపహస్యం చేస్తున్నారు. ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాలగర్భంలో కలిపేస్తున్నారు. దీనివల్ల తెలంగాణ ప్రజల రాజకీయ చైతన్యం గంగపాలవుతోంది . ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఇది నిరూపితమైంది. తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేకించి ఒక జిల్లా అని లేదు. అన్ని జిల్లాలలో అధికారం కోసం అన్ని రాజకీయ పార్టీలు కలిసిపోయాయి. విమర్శలు చేసుకుంటూ ఇన్నాళ్లపాటు ప్రజలను పిచ్చివాళ్లను చేసిన రాజకీయ పార్టీలు అధికారం కోసం ఏకమైపోయాయి. ఓట్లు వేసిన ప్రజలను పిచ్చివాళ్లను చేశాయి. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో మేయర్ ఎన్నిక కోసం కాంగ్రెస్ పార్టీకి ఎంఐఎం, బీఆర్ఎస్ సపోర్ట్ చేసింది. కామారెడ్డి మున్సిపాలిటీలో గులాబీ పార్టీ కౌన్సిలర్ల సహాయంతో కాంగ్రెస్ పార్టీ పీఠాన్ని సొంతం చేసుకుంది. ఇక్కడ గులాబీ పార్టీకి చెందిన 11 మంది కౌన్సిలర్లు మద్దతు ఇవ్వడంతో చైర్పర్సన్ గా ఉమారాణి ఎన్నికయ్యారు. రంగారెడ్డి జిల్లాలో అమనగల్లు మున్సిపాలిటీలో ఆరవ వాటి నుంచి పత్యానాయక్ అనే వ్యక్తి కౌన్సిలర్ గా గెలిచాడు. గులాబీ పార్టీ నుంచి అతడు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నాడు. దీంతో అతడే మున్సిపల్ చైర్మన్ అయ్యాడు. అయితే ఇక్కడ చైర్మన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బీజేపీ మద్దతు ఇచ్చింది. ఈ మున్సిపాలిటీ పరిధిలో గులాబీ పార్టీకి 8 స్థానాలు వచ్చాయి. కమలం పార్టీకి ఆరు కాంగ్రెస్ పార్టీకి ఒక స్థానం లభించింది. అనంతరం జరిగిన మార్పుల వల్ల పత్య నాయక్ కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. వైస్ చైర్మన్ పదవిని కాంగ్రెస్ పార్టీ బీజేపీకి అప్పగించింది. మేడ్చల్ జిల్లాలో ఆలియాబాద్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ, బిజెపి ఏకమయ్యాయి. చైర్ పర్సన్ గా కాంగ్రెస్ పార్టీకి చెందిన శిరీష రెడ్డి ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్గా మాలతి ఎన్నికయ్యారు. ఎల్లంపేట మున్సిపాలిటీలో గులాబీ పార్టీ, కమలం పార్టీ పదవులను సమానంగా పంచుకున్నాయి. చైర్ పర్సన్ గా గులాబీ పార్టీ అభ్యర్థి శ్రీదేవి, వైస్ చైర్మన్ గా బిజెపి అభ్యర్థి మేకల రజిత ఎన్నికయ్యారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని రాయికల్ మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ సపోర్ట్ ఇవ్వడంతో గులాబీ పార్టీ పాలకవర్గాన్ని ఏర్పాటు చేసింది. ఇక్కడ కాంగ్రెస్ పార్టీకి మూడు, బిజెపికి ఐదు గులాబీ పార్టీకి మూడు స్థానాలు వచ్చాయి. అయితే కాంగ్రెస్ పార్టీకి చెందిన ముగ్గురు కౌన్సిలర్లు బి ఆర్ ఎస్ కు సపోర్ట్ చేయడంతో.. గులాబీ పార్టీకి చెందిన రవి అనే వ్యక్తి చైర్మన్ అయ్యారు. మెట్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో బిజెపి సపోర్ట్ చేయడంతో కాంగ్రెస్ పార్టీ పీఠాన్ని దక్కించుకుంది. ఇక్కడ 26 స్థానాలు ఉంటాయి. బిజెపికి పది వచ్చాయి. గులాబీ పార్టీకి ఆరు స్థానాలు దక్కాయి. కాంగ్రెస్ పార్టీకి ఆరు స్థానాలు లభించాయి. ఇండిపెండెంట్ అభ్యర్థులుగా నలుగురు గెలిచారు. మ్యాజిక్ ఫిగర్ 14 స్థానాలు ఇక్కడ ఎవరికి రాకపోవడంతో. బిజెపి కాంగ్రెస్ పార్టీకి సపోర్ట్ చేసింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఆసిఫాబాద్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సపోర్ట్ చేయడంతో గులాబీ పార్టీ పీఠాన్ని సొంతం చేసుకుంది. బెల్లంపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ కి బిజెపి సపోర్ట్ చేయడంతో పీఠాన్ని సొంతం చేసుకుంది. ఉమ్మడి మెదక్ జిల్లాలోని ఇస్నాపూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ సపోర్ట్ చేయడంతో బీఆర్ఎస్ అధికారాన్ని సొంతం చేసుకుంది. నర్సాపూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్, గులాబీ పార్టీ మధ్యలో చైర్మన్ పదవి దోబూచులాట ఆడింది. చివరికి బిజెపి మద్దతు ఇవ్వడంతో కాంగ్రెస్ పార్టీ ఇక్కడ అధికారాన్ని దక్కించుకుంది. జిన్నారంలో గులాబీ పార్టీకి మద్దతు లేకపోయినప్పటికీ బిజెపితో జట్టు కట్టింది. ఇక్కడ గులాబీ పార్టీ అభ్యర్థి చైర్మన్ పదవి సాధించారు. బిజెపి అభ్యర్థికి వైస్ చైర్మన్ పదవి లభించింది.



# త్వరలో 'ఎస్ఐఆర్'

**- తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాలకు ఈసీ లేఖ**





న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)కు సిద్ధంగా ఉండాలని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా 22 రాష్ట్రాలకు కేంద్ర ఎన్నికల సంఘం లేఖ రాసింది. బీహార్, పశ్చిమ బెంగాల్ సహా పలు రాష్ట్రాల్లో అమలు చేసిన 'ఎస్ఐఆర్' ప్రక్రియను దేశవ్యాప్తంగా చేపట్టేందుకు ఈసీ కసరత్తు చేస్తోంది. వీటికి సంబంధించిన సన్నాహకాలను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని 22 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఈసీ సూచించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, చండీగఢ్, దాద్రా నగర్ హవేలీ, డామన్ దయ్యూ, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, జమ్ము కశ్మీర్, జార్ఖండ్, కర్ణాటక, లడఖ్, మహారాష్ట్ర, మణిపూర్, మేఘాలయ, మిజోరం, నాగాలాండ్, ఢిల్లీ, ఒడిశా, పంజాబ్, సిక్కిం, త్రిపుర, ఉత్తరాఖండ్ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్లకు ఎన్నికల సంఘం లేఖ రాసింది. ఏప్రిల్ నుంచి ఈ ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశముంది. దేశవ్యాప్తంగా 'ఎస్ఐఆర్' ప్రక్రియను చేపట్టాలని గత ఏడాది జూన్ నెలలో నిర్ణయించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా బీహార్‌లో ఈ ప్రక్రియ పూర్తయింది. తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో ప్రక్రియ కొనసాగుతోంది. అసోంలో మాత్రం 'ఎస్ఐఆర్'కు బదులు ప్రత్యేక సవరణ పేరుతో ఓటరు జాబితా సవరణను పూర్తి చేశారు.

# విద్యుత్ శాఖలో అవినీతి దందా

- అక్రమ నిర్మాణాలకు లంచం ఇస్తే మీటర్లు రెడీ - మున్సిపల్ అనుమతులు లేని అంతస్తులకు విద్యుత్ సరఫరా
- ట్రాన్స్ ఫారంలలో ఇదే దందా - ఏఈ, ఏడీఈ, డీఈలపై తీవ్ర విమర్శలు
- ప్రభుత్వం కళ్లెదుటే నిబంధనలకు తూట్లు - అవినీతి అధికారులపై చర్యలు ఎప్పుడు.?

**(గౌటీ రామకృష్ణ - ప్రశ్న న్యూస్)**



గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అక్రమ నిర్మాణాల పెరుగుదలకు అడ్డుకట్ట వేయాల్సిన ప్రభుత్వ వ్యవస్థలే అక్రమాలకు, అవినీతి చేతులు కలుపుతున్నాయన్న ఆరోపణలు ఇప్పుడు విద్యుత్ శాఖపై తీవ్రంగా వినిపిస్తున్నాయి. మున్సిపల్ అనుమతులు లేని అక్రమ భవనాలకు, అదనపు అంతస్తులకు లంచాలు తీసుకుని విద్యుత్ మీటర్లు, ట్రాన్స్ ఫారంలు జారీ చేస్తున్నారన్న ఆరోపణలు స్థానికులలో చర్చనీయాంశంగా మారాయి.

### లంచం ఇస్తే మీటర్... ఇదే నడుస్తోందా.?

స్థానికుల ఆరోపణల ప్రకారం అక్రమంగా నిర్మించిన భవనాలకు కూడా సులభంగా విద్యుత్ కనెక్షన్లు వస్తున్నాయి. మున్సిపల్ క్లియరెన్స్ లేకున్నా మీటర్లు జారీ అవుతున్నాయి. కొందరు మధ్యవర్తుల ద్వారా 'సెట్' చేసుకుంటే ఫైళ్లు వేగంగా కదులుతున్నాయన్న ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ వ్యవహారం అక్రమ నిర్మాణదారులకు ధైర్యం ఇస్తోందని నగరవాసులు అంటున్నారు.

### మున్సిపల్ నిబంధనలు పక్కన పెట్టి..

ప్రభుత్వ నియమాల ప్రకారం భవనానికి విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలంటే మున్సిపల్ అనుమతులు కచ్చితంగా ఉండాలి. కానీ ఆ నిబంధనలు విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది అమలు పరచడం లేదని విమర్శలు ఉన్నాయి. ఫలితంగా అనుమతి లేని అదనపు అంతస్తులు వినియోగంలోకి వస్తున్నాయి. ఫలితంగా మున్సిపల్ నిబంధనలు చెత్తబుట్ట దాఖలు అవుతున్నాయి, మున్సిపల్ ఆదాయానికి పూర్తిగా గండిపడుతోంది ఇందుకు కారణం విద్యుత్ శాఖ అధికారులే అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లంచాలు తీసుకొని అక్రమ నిర్మాణాలకు, అక్రమ షెడ్లకు ఇష్టారాజ్యంగా ఇస్తున్న విద్యుత్ మీటర్లతో భవిష్యత్‌లో భద్రతా సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది.

### ట్రాన్స్ ఫారంలలో అవినీతి ఆరోపణలు

విద్యుత్ శాఖలోని ఏఈ, ఏడీఈ, డీఈ స్థాయి అధికారులపై మరో పెద్ద అవినీతి ఆరోపణ వినిపిస్తోంది. అక్రమ నిర్మాణాలకు సహకరించిన అధికారులకు 'సౌకర్యమైన' పోస్టింగులు లంచాల ఆధారంగా బదిలీలు జరుగుతున్నాయన్న ప్రచారం ఫిర్యాదులు ఉన్నా విచారణలు వాళ్లపై విజిలెన్స్, ఏసీబీ దాడులు మందగిస్తున్నాయన్న విమర్శ ఉన్నాయి. ఈ పరిణామాలు విద్యుత్ శాఖ పారదర్శకతపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.

### ప్రభుత్వాన్ని నిలదీస్తున్న ప్రజలు

అనుమతులు లేని అక్రమ నిర్మాణాలకు విద్యుత్ కనెక్షన్లు ఎలా



ఇస్తున్నారు. దాని వెనుక ఎంత అవినీతి జరుగుతోంది.? ఒక్కొక్క అధికారికి ఎంత స్థాయిలో లంచాలు అందుతున్నాయి.? బాధ్యులపై చర్యలు ఎప్పుడు.?అవినీతి గొలుసును ఎవరు తెంచుతారు.? అని ప్రజలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు.

### కాంగ్రెస్ ప్రభుత్వం స్పందిస్తుందా.?

విద్యుత్, మున్సిపల్ శాఖలో జరుగుతున్న అవినీతి అక్రమాలపైముఖ్యమంత్రి, సంబంధిత మంత్రులు వెంటనే జోక్యం చేసుకుని పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని విసిలెన్స్ అధికారులతో పూర్తి సమాచారం సేకరించి అవినీతి అధికారులను సస్పెండ్ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ కనెక్షన్లపై ప్రత్యేక ఆడిట్ చేయించాలని,అవినీతి అధికారులపై తక్షణమే విజిలెన్స్ విచారణ చేపించి సస్పెండ్ చేయాలనిమున్సిపల్, విద్యుత్ శాఖల సమన్వయంచర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### అవినీతి అక్రమాలపై ప్రభుత్వం కఠినంగా ఉండదా.?

అక్రమ నిర్మాణాలపై కఠినంగా ఉండాల్సిన సమయంలో వాటికే విద్యుత్ కనెక్షన్లు సులభంగా లభిస్తున్నాయన్న ఆరోపణలు ప్రభుత్వ వ్యవస్థపై అనుమానాలు పెంచుతున్నాయి. రేవంత్ రెడ్డి ప్రభుత్వం సమగ్ర విచారణకు ఆదేశిస్తుందా.? బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటుందా.? అన్నదే ఇప్పుడు ప్రజల్లో పెద్ద ప్రశ్నగా మారింది.

## హెరిటేజ్ ఫుడ్స్ పిటిషన్‌పై
# ఢిల్లీ హైకోర్టులో విచారణ

**- 'సాక్షి' యాజమాన్యానికి నోటీసులు**




న్యూఢిల్లీ / అమరావతి (ప్రశ్న న్యూస్) సాక్షి మీడియా సంస్థకు ఢిల్లీ హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. హెరిటేజ్ ఫుడ్స్ సంస్థ దాఖలు చేసిన రూ.100 కోట్ల పరువు నష్టం దావాలో, వివాదాస్పద కథనాలకు సంబంధించిన లింకులను తక్షణమే తొలగించాలని న్యాయస్థానం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. భోలేబాబా డెయిరీ నెయ్యి వివాదంతో హెరిటేజ్ ఫుడ్స్‌కు సంబంధం ఉందంటూ సాక్షి మీడియాలో ఇటీవల కొన్ని కథనాలు ప్రచురితమయ్యాయి. ఈ కథనాలు తమ సంస్థ ప్రతిష్ఠను దెబ్బతీసేలా, పూర్తిగా అసత్యాలతో ఉన్నాయని ఆరోపిస్తూ హెరిటేజ్ ఫుడ్స్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. రూ.100 కోట్లకు పరువు నష్టం దావా వేసింది. ఈ సందర్భంగా హెరిటేజ్ ఫుడ్స్ కీలక విషయాలను స్పష్టం చేసింది. భోలేబాబా డెయిరీతో తమకు ఎలాంటి వాణిజ్య సంబంధాలు లేవని తేల్చిచెప్పింది. అంతేకాకుండా, తిరుమల తిరుపతి దేవస్థానానికి (టీటీడీ) తాము నెయ్యి సరఫరా చేయడం లేదని కూడా వెల్లడించింది. ఈ వ్యవహారంలో ఆరోపణలు చేసిన మరికొందరికి కూడా లీగల్ నోటీసులు పంపినట్లు తెలిపింది. పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం, 24 గంటల్లోగా సదరు కథనాల లింకులను అన్ని వేదికల నుంచి తొలగించాలని సాక్షి మీడియాను ఆదేశించింది. ఒకవేళ సాక్షి ఆ ఆదేశాలను పాటించకపోతే, ఆ లింకులను తొలగించేలా చర్యలు తీసుకోవాలని గూగుల్, యూట్యూబ్, మెటా వంటి సంస్థలకు సూచించింది. ఈ మేరకు సాక్షి యాజమాన్యానికి నోటీసులు జారీ చేసింది.

# ఏపీలో నిరుద్యోగులకు ఉగాదికి జాబ్ క్యాలెండర్

**- మంత్రి నారా లోకేశ్ కీలక ప్రకటన**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో పెద్దఎత్తున పారిశ్రామిక పెట్టుబడులు వస్తున్న తరుణంలో ఉపాధి కల్పనపైనే యంత్రాంగం దృష్టిపెట్టాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. ఉండవల్లి నివాసంలో ఎపీఎస్ఎస్ డీసీ అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రౌండ్ అయిన పరిశ్రమల్లో ఈ ఏడాది 2లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నది ప్రభుత్వ లక్ష్యం, అందుకు అనుగుణంగా అధికారులు రూట్ మ్యాప్ రూపొందించాలని సూచించారు. ఇప్పటికే గ్రౌండ్ అయిన పరిశ్రమల్లో పెద్దఎత్తున యువతకు ఉద్యోగాలు కల్పించడంపై దృష్టిసారించండి. రిలయన్స్ సీబీజీ, జుపిటర్, లారెన్స్ ఫార్మా, హెట్రో డ్రగ్స్ తోపాటు రాష్ట్రంలో కొత్తగా వస్తున్న రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్టులకు అవసరమైన నైపుణ్యాలను గుర్తించి యువతకు స్కిల్లింగ్, రీస్కిల్లింగ్ చేపట్టండి. ఇందుకు అవసరమైన కరిక్యులమ్ రూపకల్పనలో ఆయారంగాల్లో పేరుగాంచిన పరిశ్రమల సలహాలను తీసుకోండి. ఇప్పటికే కొన్ని ప్రధాన సంస్థలు నేరుగా స్కిల్ డెవలప్ మెంట్ శిక్షణా కేంద్రాలను నెలకొల్పాయి, వాటిని అధ్యయనం చేసి, అదేతరహాలో ఐటీఐలకు అనుబంధంగా ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేసేలా చూడాలని సూచించారు. ప్రతి నియోజకవర్గ కేంద్రంలో మూడునెలలకోసారి నిర్వహిస్తున్న జాబ్ మేళాల ద్వారా యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు లభిస్తున్నాయి, కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ (కెపీఐ) లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలి అని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ అన్నారు.

### త్వరలో ఏఐ ఆధారిత నైపుణ్యం పోర్టల్ ప్రారంభం

సాధ్యమైనంత త్వరలో పోర్టల్ ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. దీనిపై అధికారులు స్పందిస్తూ ఇందుకు సంబంధించి ఇప్పటికే మాడ్యూల్స్ సిద్ధమయ్యాయి. 25 రంగాలకు సంబంధించి డేటా ఇంటిగ్రేషన్ పూర్తయింది. వాటిలో 1,14,899 ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయి. ఇందులో 3,100 విదేశీ ఉద్యోగాలు కూడా ఉన్నాయి. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పేరొందిన 16మంది రిక్రూటర్స్ కూడా రెడీగా ఉన్నారు. ఇందులో ట్రయల్ బేసిస్ లో ఇప్పటికే 20వేలమందికి పైగా విద్యార్థులు, 60వేలమంది జాబ్ సీకర్స్ కు విజయవంతంగా కీలకమైన ఏఐ ఆధారిత ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు.

### అధ్యాపక పోస్టుల భర్తీపై సమీక్ష

రాష్ట్రంలోని యూనివర్సిటీలు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో అధ్యాపక పోస్టుల భర్తీకి చేపట్టాల్సిన చర్యలపై మంత్రి లోకేశ్ అధికారులతో సమీక్షించారు. ఎలాంటి న్యాయపరమైన చిక్కులు లేకుండా గత ఏడాది నిర్వహించిన డీఎస్సీ తరహాలో ఉగాదికి విడుదల చేయబోయే జాబ్ క్యాలెండర్ లో అధ్యాపక పోస్టుల నోటిఫికేషన్ కూడా ఇచ్చి, భర్తీకి చర్యలు చేపట్టాలని సూచించారు.

రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చిన విదేశీ యూనివర్సిటీలకు (ఫారిన్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్స్ కు ప్రోత్సాహకాలు, విధివిధానాలపై చర్చించారు. విద్యార్థుల ఆత్మహత్య, మానసిక ఒత్తిడి నివారణకు సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా కోచింగ్ సెంటర్ రెగ్యులేషన్స్ రూపకల్పనపై పబ్లిక్ డొమైన్ ద్వారా ప్రజాభిప్రాయాన్ని తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, ఉన్నత విద్య కమిషనర్ నారాయణ భరత్ గుప్తా, స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ సీఈవో గణేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు హాజరు నుంచి
# మినహాయింపు

**- సీఎం రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తెలంగాణ హైకోర్టు మరో భారీ ఊరటను కల్పించింది. 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో నమోదైన పలు కేసుల్లో భూపాలపల్లి కోర్టు ముందు హాజరు కావడాన్ని మినహాయింపును కల్పిస్తూ తాజాగా హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. ఎన్నికల సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభల్లో రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగాలకు సంబంధించి ఆధారాలు లేకుండా తనపై తీవ్ర ఆరోపణలు చేశారని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి చేసిన ఫిర్యాదుతో రేవంత్ రెడ్డిపై భూపాలపల్లి, మొగులపల్లి పోలీస్ స్టేషన్లలో పలు కేసులు నమోదయ్యాయి. అయితే తనపై నమోదైన ఈ రెండు కేసులను కొట్టి వేయాలని సీఎం రేవంత్ రెడ్డి హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఈ పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు ఆ రెండు కేసుల్లో భూపాలపల్లి కోర్టుకు వెళ్లి ప్రత్యక్షంగా రేవంత్ రెడ్డి హాజరు కావడాన్ని మినహాయిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అదే సమయంలో ఈ కేసులకు సంబంధించి గండ్ర వెంకటరమణా రెడ్డి తరఫు లాయర్, కౌంటర్ దాఖలు చేసేందుకు సమయం కోరారు. దీంతో ఈ కేసులో తదుపరి విచారణను 3 వారాలకు వాయిదా వేస్తూ హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588